

కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ తదితరులు.

రాష్ట్రంలో ఇంకా పే అండ్ ప్లే..

బాదుడు



తెనాలిలోని ఇండోర్ స్టేడియం

- కాంట్రాక్టర్ల చేతుల్లోనే క్రీడా మైదానాలు, స్టేడియాలు
- ప్రభుత్వం మారినా మారని క్రీడా విధానం
- స్కూల్ గేమ్స్ వేళ ఇబ్బంది పడుతున్న పేద క్రీడాకారులు
- టీమ్ సెలక్షన్లకూ వేలకువేలు కట్టాల్సిందేనట
- పాత విధానాన్ని రద్దు చేయని శాప్

బాపట్ల, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): తాజాగా ప్రభుత్వం తరపున స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే క్రీడలకు సంబంధించి టీమ్‌ల ఎంపిక, శిక్షణ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా మొదలుపెట్టారు. అయితే వీటిని నిర్వహించడానికి అన్నిచోట్ల క్రీడా మైదానాలు, కొన్నిచోట్ల ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాలు ఉన్నా, వాటిని వినియోగించుకోలేని దయనీయ పరిస్థితి. దీనికి కారణం.. గత వైసీపీ ప్రభుత్వంలో వీటిని ప్రయివేటు వ్యక్తులకు లీజుకిచ్చేసి, ఆటలాడేందుకు వచ్చే వారి నుంచి రుసుము వసూలు చేసుకునేలా ఒక దారుణ పాలసీని తీసుకురావటమే. దీంతో పేదవాడికి ఆటలు కూడా అందకుండా పోయాయి. గడచిన ఐదేళ్లలో క్రీడల్లో రాణించిన మట్టిలో మాణిక్యాలను వేళ్లపై లెక్కపెట్టే పరిస్థితి ఉందంటే ఆ నిర్ణయం ఎంతగా పేద క్రీడాకారులపై ప్రభావం చూపిందో అర్థమవుతుంది. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం వచ్చింది. తాజాగా శాప్ చైర్మన్ పదవికి కూడా నియామకం జరిగింది. అయినా దీనిపై త్వరగా నిర్ణయం తీసుకుంటే రాష్ట్రంలో క్రీడాకారులకు అంత మేలు జరిగేపరిస్థితి.

ప్రభుత్వమూ డబ్బు కట్టాల్సిందే

రాష్ట్రంలో శాప్ ఆధీనంలో క్రీడా మైదానాలు, స్టేడియాలున్నాయి. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కూడా శాప్ ద్వారానే జరగడం పరిపాటి. క్రీడా పరికరాలను అందించడం, శిక్షణ కార్యక్రమాలను కూడా శాప్ నిర్వహిస్తుంది. అయితే వాటి బాధ్యత దింపేసుకుని, క్రీడాకారులు మీ ఇబ్బందులు మీరుపడండంటూ స్టేడియాలను ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేశారు. దీంతో క్రీడలు కుదేలైపోయాయి. వైసీపీ సర్కారు దిగిపోవడంతో మళ్లీ క్రీడలకు మంచి రోజులు వచ్చినంత సంతోషంలో క్రీడాకారులు ఉన్నారు. అయితే వారి ఆనందం ఎంతోసేపు లేని పరిస్థితి. దీనికి కారణం.. పే అండ్ ప్లే విధానం పూర్తిగా రద్దు కాకపోవడమే. గుంటూరులో రెండు చోట్ల, తెనాలి, పొన్నూరు, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియాలున్నాయి. రాష్ట్రం మొత్తంలో తాజాగా స్కూల్ గేమ్స్ జరుగుతున్న తరుణంలో కోచ్‌లు, క్రీడాకారులకు చాలాచోట్ల చేదు అనుభవాలే ఎదురవుతున్నాయి. గతంలో స్టేడియాలు, క్రీడా మైదానాల్లో ఆడుకోవాలంటే ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన పనిలేదు. ఉచితంగానే ఆటలు ఆడుకునే అవకాశం ఉండేది. కానీ ఈ రెండు రోజుల్లో పలుచోట్ల స్కూల్ గేమ్స్‌కు సంబంధించి జిల్లా టీమ్‌లను అన్ని క్రీడల్లో ఎంపిక చేస్తున్నారు. దీనిలో భాగంగానే తెనాలిలోని ఇండోర్ స్టేడియంలో కొన్ని క్రీడలకు సంబంధించి టీమ్‌లను ఎంపిక చేసేందుకు కోచ్‌లు వెళితే ప్రయివేటు వ్యక్తులు లోనికి అనుమతించలేదు. లోపల ఆడాలంటే రూ.10 వేలు చెల్లించాల్సిందేనని, లేకుంటే బయటకు వెళ్లిపోండంటూ తెగేసిచెప్పటంతో విస్తుపోవటం క్రీడా సంఘాల వంతైంది. ప్రభుత్వం మారిన తర్వాత పేఅండ్‌ప్లే రద్దవుతాయని వచ్చామని, అంత మొత్తాలు చెల్లించేందుకు ఫెడరేషన్ మాకు అవకాశం ఇవ్వలేదని, అంత చెల్లించలేమని, కనీసం మీకు డబ్బు చెల్లించిన క్రీడాకారులు వెళ్లిపోయాక ఖాళీ సమయంలోనైనా ఒక్క గంట అవకాశం ఇస్తే సెలక్షన్స్ పెట్టుకుంటామని బతిమాలినా ఒప్పుకోలేదని, చేసేదిలేక ఆరుబయట మిగిలిన క్రీడలకు సంబంధించిన సెలక్షన్స్ పూర్తి చేసుకుని వెనుదిరిగాల్సి వచ్చిందని అసోసియేషన్‌ల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాలున్న ప్రతిచోట ఉందని, కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని వాటిని రద్దు చేయించారని, మరికొన్నిచోట్ల ఇంకా పే అండ్ ప్లే విధానం కొనసాగుతోందనేది క్రీడాకారుల ఆవేదన.

గంట గంటకూ భారీ మొత్తాల్లో వసూళ్లు

ఇండోర్ స్టేడియాల్లో చెక్క ప్లాట్‌ఫాం, లైటింగ్, ఇతర అన్ని హంగులు ఏర్పాటుచేసి శాప్ ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టింది. అయితే వారు గంటల వారీగా డబ్బు చెల్లించగల క్రీడాకారుల నుంచి నగదు వసూలు చేసుకోవడమే కానీ, నిర్వహణ చాలాచోట్ల గాలికొదిలేశారు. దీంతో చెక్క కోర్టులు దెబ్బతినిపోవడం, విద్యుత్తు దీపాలు పాడయిపోయిన పరిస్థితి. దీనికితోడు చాలా ఇండోర్ స్టేడియాల్లో విద్యుత్ బిల్లులు కూడా రూ.లక్షల్లో బకాయిలు ఉన్నాయి. అయితే స్టేడియాలు అద్దెకు తీసుకున్నవారు క్రీడాకారుల నుంచి వసూళ్లు మాత్రం భారీగానే చేసేస్తున్నారు. గంటల లెక్కన నిలబెట్టి వసూలు చేస్తున్న పరిస్థితి. మిట్ట మధ్యాహ్నం, అర్ధరాత్రి కూడా విరామం లేకుండా అవకాశం కల్పిస్తుండటంతో వసూళ్ల సంగతి అటుంచితే, క్రీడాకారులు ఎండవేడి, స్వచ్ఛమైన గాలి అందక ఆటలాడుతూనే కుప్పకూలిపోయి చనిపోయిన సంఘటనలూ ఉన్నాయి. అయినా ఒక నియంత్రణ అంటూ లేక, ప్రయివేటు వ్యక్తులు క్రీడలను కేవలం వ్యాపారం చేసేశారు. కొన్ని స్టేడియాల్లో అర్ధరాత్రి వరకు బెట్టింగ్‌లు వేసుకుని షటిల్, బ్యాడ్మింటన్ వంటి ఇండోర్ గేమ్స్‌ను పక్కదారి పట్టించిన పరిస్థితి ఉంది. స్టేడియంలో కేవలం క్రీడలకే అవకాశం ఇవ్వాల్సి ఉంటే, కొన్నిచోట్ల ట్యూషన్ సెంటర్లకు, కోచింగ్ సెంటర్లకు గదులు అద్దెకిస్తున్న మరో కోణం కూడా ఉంది. అయితే ఇక్కడ అసలు లక్ష్యాలు నెరవేరక రూ.కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన స్టేడియంలు పక్కదారి పడుతున్నాయి. కొత్తగా కొలువుతీరిన శాప్ పాలకవర్గం వీటిపై దృష్టి పెట్టి పే అండ్ ప్లే విధానాన్ని వెంటనే రద్దుచేయాలని, అద్దెకు తీసుకుని శాప్‌కు, విద్యుత్ శాఖకు బకాయి ఉన్న మొత్తాలను కూడా వసూలుచేసి, క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించాలనేది క్రీడా సంఘాల వినతి.

> ఆటలాడాలంటే డబ్బు కట్టాల్సిందే. పేదవాడైనా డబ్బుంటేనే క్రీడల్లో రాణించగలడు. ఇది గత వైసీపీ సర్కారు ఉన్న రోజుల్లో క్రీడల విషయంలో జరిగిన ఒక చీకటి నిర్ణయం. ఇప్పుడు ప్రభుత్వం మారింది. ఇచ్చిన హామీల అమలుకు పెట్టుకున్న వంద రోజుల గడువు కూడా ముగిసింది. కానీ క్రీడల అంశంపై ప్రభుత్వం ఇంకా దృష్టి సారించలేదు. దీంతో పేదలకు క్రీడలు అందనంటున్నాయి. మట్టిలో మాణిక్యాలు ఆ మట్టిలోనే తమ ప్రావీణ్యాన్ని కప్పి పెట్టెయ్యాల్సిన పరిస్థితే ఇంకా కొనసాగుతోంది.



చెత్త పన్ను నుంచి విముక్తి

- రద్దు ప్రకటనతో ప్రజలకు భారీ ఊరట
- ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ అమల్లోకి
- వైసీపీ హయాంలో నిర్బంధం.. నేడు ఉపశమనం
- గత ప్రభుత్వంలో ప్రజలపై రూ.17 కోట్ల చెత్త భారం
- చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పునరుద్ధరణ

బాపట్ల, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపడానికి తీసుకొచ్చిన చెత్త పన్నును రద్దు చేస్తున్నట్లు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ పన్ను భారం నుంచి ప్రజలకు ఉపశమనం కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలో భాగంగా రద్దు చేశారు. వివిధ సేవలకు చెత్తపన్నుతో ముడిపెట్టి నిర్బంధంగా గత వైసీపీ ప్రభుత్వం వసూలు చేయగా దానిని నుంచి కూటమి ప్రభుత్వం విముక్తి చేసింది. చెత్త పన్నుకు స్వస్తి పలకడంతో పాటు 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో ప్రారంభించిన చెత్త సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తుంది. చెత్త పన్ను ద్వారా గత ప్రభుత్వం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో ఏడాదికి దాదాపు రూ.17 కోట్ల వరకు ప్రజలపై అదనపు భారం మోపింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వారీగా చూస్తే బాపట్ల రూ.2.10 కోట్లు, తెనాలి రూ.3.50, నరసరావుపేట రూ.2 కోట్ల వరకు గత ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసింది. గుంటూరు ప్రజలపై ఏటా మోపిన సుమారు రూ.20 కోట్లు, మంగళగిరి, తాడేపల్లి పరిధిలో దాదాపు రూ.7 కోట్ల వరకు పన్నును ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని మిగిలిన మున్సిపాలిటీల్లో ఏడాదికి దాదాపు రూ.2.40 కోట్లు వసూలు చేసింది. ఇంటింటి చెత్త సేకకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నెలకు రూ.60, అపార్టుమెంట్లలో నివాసం ఉండే వారి ఉంచి నెలకు రూ.90లను గత ప్రభుత్వం వసూలు చేసింది. ఈ చెత్త పన్ను డబ్బులను కూడా వైసీపీ నేతలు పక్కదారి పట్టించారన్న ఆరోపణలు గతంలో వచ్చాయి. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా ఆటోలు పెట్టి సంబంధిత వ్యక్తులకు చెత్త పన్ను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసి ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలను మూటగట్టుకుంది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా చెత్త పన్ను రద్దుకు కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. చంద్రబాబు చెత్తపన్ను రద్దు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించడంతో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతుంది.

చెత్త సంపద కేంద్రాలు నిర్వీర్యం..

చెత్త విషయంలో ప్రజలపై పన్నుల భారం మోపిన వైసీపీ ప్రభుత్వం సంపద సృష్టించే చెత్త సంపద తయారీ కేంద్రాలను ఐదేళ్ల పాలనలో పూర్తిగా నిర్వీర్యం చేసింది. 2014లో టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్య సమస్యను పరిష్కరించడంతో పాటు చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రాలకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 700 గ్రామాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెయ్యికి మందికిపైగా హరిత రాయబారులను నియమించి ప్రణాళికబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేసింది. 2019లో వైసీపీ ప్రభుత్వం రాగానే నిధుల కొరతతో ఆ కేంద్రాలకు గ్రహణం పట్టించింది. వాటిలో పనిచేసే క్లాప్ మిత్రలకు నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా చెత్త సంపద తయారీ కేంద్రాల ఉనికినే ప్రశ్నార్థకం చేసింది. ఈ కేంద్రాలు ఐదేళ్ల పాటు ఆదరణకు నోచుకోకపోవడంతో అవి అసాంఘిక కార్యాకలాపాలకు వేదికలుగా మారాయి. చెత్త పన్ను భారం నుంచి ప్రజలకు విముక్తి కల్పించిన ప్రభుత్వం గ్రామాల్లోని చెత్త సంపద తయారీ కేంద్రాల పునరుద్ధరణపై దృష్టి పెట్టింది. 2014-19 మధ్య ఏ విధంగా అయితే ఆ కేంద్రాలు సేవలందించాయో అంతకంటే మెరుగైన విధంగా వాటిని తిరిగి అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించి గతంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. గతంలో సేవలందించిన ప్రతి కేంద్రాన్ని ఎప్పటిలాగే వాడుకలోకి తేవడంతో వాటికి జవసత్వాలు కల్పించడానికి ఇకపై వేగంగా అడుగులు పడనున్నాయి.



పిచ్చి మొక్కలతో బల్లికురవ మండలం ముక్తేశ్వరంలోని కేంద్రం



మిర్చియార్డులో అక్రమాలపై విచారణకు కమిటీ

- 11 మంది మార్కెటింగ్ అధికారులతో ఏర్పాటు
- అభియోగాలన్నింటిపై దర్యాప్తు జరిపి నివేదించాలని ప్రభుత్వ ఆదేశం

6లో..

కిక్కు.. సిండికేట్

- మద్యం దుకాణాలకు బేరసారాలు
- రంగంలోకి దిగిన అధికార పార్టీ నేతలు
- షాపునకు రూ.25 లక్షలు ఇవ్వాలని ప్రతిపాదన
- దరఖాస్తు ప్రక్రియలోనే టీడీపీ నేతల లాబీయింగ్



(రేపల్లె, ఆంధ్రజ్యోతి)

మద్యం పాలసీలో కూటమి ప్రభుత్వం మార్పులు తెచ్చింది. వైసీపీ హయాంలో మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించగా కూటమి ప్రభుత్వం మళ్లీ పాత విధానాన్ని ప్రవేశపెట్టింది. ఐదేళ్ల మద్యం వ్యాపారులు ఖాళీగా ఉండాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం పాత విధానంతో మద్యం వ్యాపారుల్లో సందడి నెలకొంది. ఈ సారి కొత్త వారు కూడా మద్యం వ్యాపారంలోకి ప్రవేశించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ ఫీజు తిరిగి రాదు. దీంతో మద్యం వ్యాపారంపై ఆసక్తి చూపే వారు సిండికేట్ అవుతున్నట్లు సమాచారం. షాపులు పొందేందుకు సిండికేట్ విధానాన్నే వ్యాపారులు ఎంచుకుంటున్నారు. ఈ మేరకు వ్యాపారుల మధ్య సంప్రదింపులు ఊపందుకున్నాయి. ఈ రాజీ చర్చల్లో అధికార పార్టీ నేతలు కీలకపాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రాజకీయ శిబిరాల్లో మద్యం షాపుల దరఖాస్తుల ప్రక్రియ హాట్ టాపిక్‌గా మారింది. రాజకీయ శిబిరాల్లో ప్రైవేట్ మద్యం షాపుల కోలాహలం నెలకొంది. ఎవరికి వారు ఎలాగైనా షాపులు దక్కించుకోవాలన్న దిశగా పావులు కదుపుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 256 మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను స్వీకరిస్తుంది. దరఖాస్తుల స్వీకరణకు గడువు ఈ నెల 9వ తేదీ వరకు ఉంది. మద్యం షాపుల విషయంలో కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు బేరసారాలకు తెరలేపినట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో మద్యం షాపునకు రూ.25 లక్షలు చెల్లించాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చిందని తెలిసింది. మద్యం షాపుల అంశంలో అధికార పార్టీలో నేతల మధ్య పోటీ నెలకొంది. ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తున్న కొందరు నేతలు తమకు షాపులు కేటాయించేలా నేతలపై ఒత్తిడి తెస్తున్నారు. ఇది టీడీపీ నేతలకు తలనొప్పిగా పరిణమిస్తోంది. కొందరు నేతల కనుసన్నల్లోనే మద్యం షాపులకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ సాగుతున్న సమాచారం. ఇందుకు కొందరు నేతలు లాబీయింగ్ చేస్తున్నారు. ఏ స్టేషన్ పరిధిలో ఎవరు దరఖాస్తులు దాఖలు చేస్తున్నారన్న అంశంపై అధికార పార్టీ నేతలు దృష్టి సారించారని తెలిసింది. దరఖాస్తుల సమాచారం అధికారుల నుంచి సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

50 వేలకు పైగా జనాభా ఉన్న మండలాలు పట్టణాల్లో లైసెన్స్ ఫీజు ఏడాదికి రూ.65 లక్షలు. తదుపరి ఏడాదికి లైసెన్సు ఫీజు రూ.71.50 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. రెండేళ్లకు మాత్రమే షాపులు కేటాయిస్తారు. లాటరీ పద్ధతిలో షాపులు కేటాయింపులు జరగనున్నాయి. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా, ఒక్కొక్కరు ఎన్ని దరఖాస్తులు అయినా దాఖలు చేసే అవకాశాన్ని ప్రభుత్వం ఇచ్చింది. ఈ నేపథ్యంలో షాపులు దక్కించుకునేందుకు వ్యాపారులు సిండికేట్‌కు సిద్ధమయ్యారు. దీని వల్ల దరఖాస్తులు తగ్గే అవకాశం ఉంది. ఇలా జరిగితే దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడే అవకాశం ఉంది. సిండికేట్‌ను అడ్డుకుంటేనే ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు ద్వారా ఆదాయం పెరుగుతుందని అంచనా. ఈ దిశగా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే ఆన్‌లైన్.. ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తులు దాఖలు చేయవచ్చు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసేవారిని సిండికేట్లు అడ్డుకునే అవకాశాలు ఉన్నాయి. దరఖాస్తు కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాల్సి ఉంది.



సూర్యలంక బీచ్‌లో అధికారులు, పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య కార్యక్రమం ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

సూర్యలంక బీచ్ శుభ్రం

- స్వచ్ఛతా హీ సేవలో కలెక్టర్
- పర్యాటకులను ఆకర్షించేలా పరిశుభ్రత : వెంకటమురళి

బాపట్ల, అక్టోబరు 2: సూర్యలంక సముద్రతీరాన్ని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులను ఆకర్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యలంక బీచ్‌లో శుభ్రతా చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అధికారులు పారిశుధ్యం మెరుగు పర్చేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. భావితరాలకు మంచి పర్యావరణం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రవికుమార్, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు, నెహ్రూ యువకేంద్రం యువత తదితరులు పాల్గొన్నారు.



లింగకారాన్ని తాకిన సూర్యకిణాలు

చిదంబరేశ్వరస్వామికి.. సూర్యాభిషేకం

చినగంజాం, అక్టోబరు 2: గంగా పార్వతి సమేత చిదంబరేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారి లింగాకారాన్ని బుధవారం సూర్యోదయ వేళ కొన్ని నిమిషాల పాటు భానుడి కిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి అప్పారావు మాట్లాడుతూ కార్తీక మాసం, శివుడి పుట్టిన రోజైన మాఘమాసంలో సూర్య కిరణాలు స్వామి వారిని అభిషేకిస్తూ ఉంటాయని తెలిపారు. బుధవారం ఉదయం నాలుగు నిమిషాల పాటు స్వామి వారి లింగాకారాన్ని భానుడి కిరణాలు తాకినట్లు తెలిపారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యకిరణాలు స్వామి వారిని అభిషేకించే దృశ్యాన్ని భక్తులు తిలకించారు.

విజేతలుగా కర్నూలు, అనంతపురం జట్లు

● ముగిసిన రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలు



సెపక్ తక్రా రాష్ట్ర బాల బాలికల జట్లు

సత్తెనపల్లి రూరల్, అక్టోబరు 2: పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం పెదమక్కెన జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ 68 స్కూల్ గేమ్స్ సెపక్ తక్రా అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీలు బుధవారం ముగిశాయి. బాలుర విభాగంలో కర్నూలు జట్టు విజయం సాధించగా, రెండో స్థానంలో ప్రకాశం, మూడో స్థానంలో పశ్చిమ గోదావరి జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టు విజేతగా నిల్వగా రెండో స్థానం కృష్ణా, మూడో స్థానం పశ్చిమ గోదావరి జట్లు నిలిచినట్టు సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి. శ్రీనివాసులు, టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకులు సి.మారుతీ ప్రసాదు తెలిపారు. విజేత జట్లకు ట్రోఫీ, షీల్డ్‌లను అందజేశారు. అనంతరం రాష్ట్ర బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. అండర్-19 రాష్ట్ర బాలుర జట్టు ఎం.ఉమేష్ (కర్నూలు), ఎస్.శివకృష్ణ (ప్రకాశం), వై.రాహుల్ (పశ్చిమ గోదావరి), యు. వెంకటేష్ (నెల్లూరు), వై.విశ్వాస్ పాల్ (తూర్పు గోదావరి), స్టాండ్ బైలుగా ఎం.మణికంఠ (కర్నూలు), ఎస్.రోహిత్ (అనంతపురం), కె. శ్రీనాథ్ (గుంటూరు) ఎంపికయ్యారు. కాగా అండర్-19 రాష్ట్ర బాలికల జట్టుకు సి.మానస, కె.రమ్య (అనంతపురం), బి.ఉమాదేవి(కృష్ణ), షేక్ మనీషా బేగం (పశ్చిమ గోదావరి), ఎస్.హసీనా (కర్నూలు), స్టాండ్ బైలుగా ఆర్.అమృత (కృష్ణ), జి.చైతన్య కుమారి (అనంతపురం), టి.యామిని (గుంటూరు) ఎంపికయ్యారు. విజేత జట్టు సభ్యులతో పాటు రాష్ట్ర జట్టు సభ్యులను మున్సిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి, గ్రామ సర్పంచి మందడపు అన్నపూర్ణమ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, మందడపు సాంబశివరావు, కంభాల వెంకటేశ్వరరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి పద్మాకర్, ఇంటర్ క్రీడల కార్యదర్శి ఎస్.సుధాకరరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శివరామకృష్ణ, ఇంటర్మీడియెట్ విద్య ఆర్ఐవో జుబేర్, గుంటూరు డీవీఈవో జె.పద్మ, వ్యాయామోపాధ్యాయులు బి.అనిల్ దత్తా నాయక్, లాకు పిచ్చయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పార్టుటైం ఉపాధ్యాయుల తొలగింపు

యడ్లపాడు, అక్టోబరు 2: మండలంలోని బోయపాలెం పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఐదుగురు పార్టుటైం ఉపాధ్యాయులను తొలగించినట్లు ఏపీఎస్ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ పద్మజ తెలిపారు. గత నెల 23న పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల్లో కొంతమంది ప్రహరీ గోడ దూకి పరారైన సంఘటనలో సదరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. గోడ దూకి పారిపోయేలా విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు క్యాంపస్ వెలుపల నిరసన తెలిపేలా రెచ్చగొట్టినట్లు సమగ్ర విచారణలో తేలిందన్నారు. పార్టుటైం ఉపాధ్యాయులైన జి.నవీన్‌కుమార్ (సామాజిక శాస్త్రం), ఎన్.అశోక్ (బీఎస్), కె.రమేష్ (తెలుగు), డి.స్వర్ణరాజు (తెలుగు), వాలి అహ్మద్ (హిందీ) సేవల కొనసాగింపును నిలిపివేయాల్సిందిగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

గ్రీన్ గ్రేస్‌పై కమిషనర్ కొరడా

● రైల్వే శాఖ రద్దు చేసిన ఎన్‌వోసీ అమల్లో నిర్లక్ష్యంపై ఆగ్రహం
● టౌన్ ప్లానింగ్ అధికారులు, సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు
● చర్యలు ప్రారంభించిన కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు (కార్పొరేషన్), అక్టోబరు 2: గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్‌కు రైల్వే శాఖ రద్దు చేసిన ఎన్‌వోసీ అమలుపై నిర్లక్ష్య వైఖరి కనబరిచిన ప్రణాళిక అధికారులకు, అప్పటి సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ నిర్మాణాలపై వచ్చిన వార్తా కథనాలపై ప్రాథమిక స్థాయిలో సిటీ ప్లానర్ నేతృత్వంలో పట్టణ ప్రణాళిక అధికారులు విచారణ చేశారని, సదరు నివేదిక ఆధారంగా తాము కూడా క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించామని చెప్పారు. ప్రణాళిక అధికారుల నివేదిక ప్రకారం రైల్వే శాఖ 2023 మే 25న తాము జారీ చేసిన ఎన్‌వోసీని రద్దు చేస్తున్నట్లు నగరపాలక సంస్థకు లేఖ పంపిందని పేర్కొన్నారు. సదరు లేఖ అప్పటి సిటీ ప్లానర్ ద్వారా సంబంధిత విభాగ సూపరింటెండెంట్, గుమస్తా ద్వారా టీపీఎస్‌కి పంపి, అక్కడే ఎటువంటి చర్యలు లేకుండా పెండింగ్‌లో ఉంచారని పేర్కొన్నారు. సదరు లేఖపై స్పందించని అధికారుల అలసత్వంపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు, కమిషనర్‌కు సిఫార్స్ చేయని కారణంగా నాటి విభాగ సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. అలాగే గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్‌కు 2015 నుంచి ఇచ్చిన అనుమతులు, నిర్మాణ పర్యవేక్షణ లోపంపై నాటి పట్టణ ప్రణాళిక అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.

కేంద్ర రైల్వే మంత్రి, జీఎం, సీఆర్ఎస్‌కు ఫిర్యాదు : ఎమ్మెల్యే ధూళిపాళ్ల

గుంటూరు, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రీన్ గ్రేస్ హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీలో యథేచ్ఛగా ఉల్లంఘనలు జరుగుతోన్నా తగిన చర్యలు తీసుకోవడంలో రైల్వే ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఎన్‌వోసీని అధికారికంగా రద్దు చేయకుండా డీమ్డ్ టూ బీ(రద్దు అయినట్లే భావించాలని) ఒక లేఖని నగరపాలక సంస్థ కమిషనర్‌కి పంపి చేతులు దులుపుకున్నారు. రైల్వే నిబంధనల ప్రకారం ఒకవేళ స్థానిక సంస్థలు స్పందించకుంటే తన వైపు నుంచి నిర్మాణాలను నిలుపుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని ఉన్నా పట్టించుకోలేదు. దీనిపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీకి మెయిల్స్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం రాత్రికి జిల్లాకు చేరుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వీలైతే గురువారం గుంటూరు డీఆర్ఎం ఎం.రామకృష్ణని కలిసి రైల్వే అధికారులపై ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు.

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి..

నగరంలోని స్వామి థియేటర్ వద్ద వైసీపీ నేత అంబటి మురళీకృష్ణ చేపట్టిన గ్రీన్ గ్రేస్ హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ జీ+15 భవనాలు రాత్రికి రాత్రో ఏడాదిలోనో నిర్మించినవి కావు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. రైల్వే వద్ద జీ+4 భవనాలను మాత్రమే నిర్మిస్తున్నామని ఎన్‌వోసీ తీసుకున్నారు. ఆ తర్వాత మరో 11 అంతస్తులు నిర్మించారు. అంటే వీటి నిర్మాణానికి కనీసం మూడేళ్ల సమయం పట్టి ఉంటుంది. డీఆర్ఎం ఆఫీసులో నుంచి చూస్తే స్పష్టంగా నిర్మాణాలు కనిపిస్తాయి. ఇక రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ట్రాక్ రెన్యువల్స్, మెయిన్‌టెనెన్స్ వర్కుల కోసం నిత్యం అటుగా సంచరిస్తూనే ఉంటారు. అలాంటిది 2023 మే నెల వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆ తర్వాత నగర కమిషనర్‌కు లేఖ రాసి చేతులు దులుపుకున్నారు. ఈ విషయంలో రైల్వే అధికారుల బాధ్యతారాహిత్యం ఉన్నట్లు స్పష్టమౌతుంది. రైల్వే స్థలానికి సమీపంలోనే జీ+15 భవన సముదాయాల నిర్మాణాలు జరుగుతున్నాయి. సెల్లార్లు కూడా తవ్వారు. అయితే అదృష్టవశాత్తూ ఇప్పటి వరకు రైల్వేట్రాక్ ఒరిగిపోలేదు. లేకుంటే రైలు పట్టాలు తప్పి పెద్ద ప్రమాదమే సంభవించి ఉండేది. ఈ నేపథ్యంలో రైల్వే అధికారుల నిర్లక్ష్యంపై శాఖాపరమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే నరేంద్ర డీఆర్ఎంని కోరనున్నారు.

పీసీబీ ఆదేశాలు పట్టించుకోలేదు..

కాగా గ్రీన్ గ్రేస్ భవన సముదాయాల నిర్మాణదారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆదేశాలను కూడా ఖాతరు చేయలేదు. హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణం నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి నుంచి కన్‌సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ సర్టిఫికెట్‌ని తీసుకోవాలి. అయితే ఆ సర్టిఫికెట్ లేకుండానే కట్టడాలు నిర్మించేశారు. దీనిపై నోటీసు ఇచ్చినా స్పందన లేదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీన బేగం తెలిపారు. ఈ విషయంపై తాము ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

బదిలీ ఉత్తర్వులు ఏవీ?

● ప్రొసీడింగ్స్‌పై సంతకం చేయకుండా వెళ్లిపోయిన డిప్యూటీ సీఈవో
● 21 మంది ఉద్యోగుల పరిస్థితి సందిగ్ధం



గుంటూరు సిటీ, అక్టోబరు 2: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో విచిత్ర పరిస్థితి నెలకొంది. కొందరు ఉద్యోగులు ప్రస్తుతం గాలిలో ఉన్నట్లు తెలుస్తోంది. బదిలీల ప్రక్రియ ముగిసిన తరువాత ఉత్తర్వులు వెలువడక పోవటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. నోట్ ఫైల్‌పై సంతకం చేసిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, ప్రొసీడింగ్స్‌పై సంతకం చేయకుండా వెళ్లిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నెలకొన్న గందరగోళ పరిస్థితిని చక్కదిద్దేందుకు జెడ్పీ అధికారులు నానా ప్రయత్నాలు చేస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉద్యోగులను ఆయా స్థానాల నుంచి కదిలించారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రజాప్రతినిధుల సిఫార్సులు దృష్టిలో పెట్టుకుని బదిలీల జాబితా రూపొందించారు. జెడ్పీ సీఈవో వసంతరాయుడు బదిలీ కావటంతో డిప్యూటీ సీఈవో మోహన్‌రావు ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆధ్వర్యంలోనే బదిలీల ప్రక్రియ జరిగింది. బదిలీల జాబితాకు సంబంధించిన నోట్ ఫైల్ పై జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, ఇన్‌ఛార్జి సీఈవో మోహన్‌రావు సంతకాలు చేశారు. దాని ఆధారంగా రూపొందించిన ప్రొసీడింగ్స్‌పై జెడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో సంతకం కూడా చేయడంతో ఎంపీడీవో, సూపరింటెండెంట్‌లు, అటెండర్ల బదిలీ ఉత్తర్వులు అందజేశారు. జూనియర్ అసిస్టెంట్‌లు, రికార్డు అసిస్టెంట్ల బదిలీలకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌పై జెడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో సంతకం చేయలేదు. దానివల్ల 6 రికార్డు అసిస్టెంట్‌లు, 15 మంది జూనియర్ అసిస్టెంట్‌ల బదిలీలపై తీవ్ర సందిగ్ధం ఏర్పడింది.

ఒక్కరి కోసం అందరూ బలి

ఒక రికార్డు అసిస్టెంట్ బదిలీ వ్యవహారంలో నెలకొన్న వివాదం వల్ల సుమారు 25 మంది ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిసింది. ఒక రికార్డు అసిస్టెంట్‌ని అనంతవరప్పాడుకు బదిలీ చేయాలని ఒక అధికారి పట్టుబట్టారు. సదరు ఉద్యోగి వద్ద సుమారు రూ.40 వేలు మధ్యవర్తిగా ఉన్న వ్యక్తి తీసుకున్నారు. వాటిని అధికారికి ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే బదిలీల జాబితాలో అక్కడకు వేరే ఉద్యోగిని వేయడంతో మొత్తం వ్యవహారం పెండింగ్‌లో పెట్టినట్లు తెలిసింది.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం..

బదిలీల ప్రక్రియను నిర్వహించిన జెడ్పీ డిప్యూటీ సీఈవో నెల్లూరుకు బదిలీ అయ్యారు. రికార్డు అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు బదిలీల విషయంలో నెలకొన్న అనిశ్చితి పై ఆయనతో జెడ్పీ ప్రస్తుత సీఈవో జ్యోతి బసు మాట్లాడినట్లు తెలిసింది. ప్రొసీడింగ్స్‌పై డిప్యూటీ సీఈవో సంతకం చేయకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బాధిత ఉద్యోగులు చెబుతున్నారు. బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత జెడ్పీ చైర్ పర్సన్‌కు కనీస సమాచారం ఇవ్వకుండానే డిప్యూటీ సీఈవో వెళ్లిపోయినట్లు సమాచారం.

మిర్చియార్డులో అక్రమాల విచారణకు కమిటీ

● 11 మంది మార్కెటింగ్ అధికారులతో ఏర్పాటు
● అభియోగాలన్నింటిపై దర్యాప్తు జరిపి నివేదించాలని ప్రభుత్వ ఆదేశం
● సీఎంవో సెక్రెటరి ఏవీ రాజమౌళి నుంచి వచ్చిన ఆదేశాలతో కదలిక

గుంటూరు, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డు(గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ)లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఓ వైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరుగుతుండగా, మరోవైపు సీఎంవో దృష్టి సారించింది. తక్షణమే ఆయా అభియోగాలపై దర్యాప్తు జరిపి నివేదిక అందజేయాల్సిందిగా సీఎంవో సెక్రెటరి ఏవీ రాజమౌళి ఆదేశించారు. దాంతో మార్కెటింగ్ శాఖ తన వైపు నుంచి విచారణ జరపాలని నిర్ణయించింది. ఈ మేరకు 11 మంది అధికారులతో కూడిన బృందంతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ గురువారం నుంచి తన విచారణని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు మార్కెటింగ్ వర్గాల ద్వారా తెలిసింది.

విచారణ కమిటీ ఇదే..

వైసీపీ ప్రభుత్వ హయాంలో మిర్చియార్డులో అనేక అక్రమాలు జరిగాయని యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ శాఖ ఇప్పటికే విచారణ ప్రారంభించి నివేదిక సిద్ధం చేస్తుంది. మరోవైపు మన్నవ సుబ్బారావు ఇటీవలే సీఎంవో సెక్రెటరి రాజమౌళిని కలిసి మరో ఫిర్యాదుని అందజేశారు. దీనిపై అక్కడి నుంచి మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ఆదేశాలు వెలువడ్డాయి. మిర్చియార్డులో అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి తదుపరి చర్యల నిమిత్తం తమకు నివేదిక పంపాలని సీఎంవో ఆదేశించింది. సీఎం కార్యాలయం ఆదేశంతో మార్కెటింగ్ కమిషనర్ ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ ఆఫీసు జేడీ జి.రాజశేఖర్, విజయవాడ ఆర్‌జేడీఎం కాకుమాను శ్రీనివాసరావు, ఆర్‌డీడీఎం పి.లావణ్య, డీడీఎం ఎం దివాకర్, ఏలూరు ఏఎంసీ సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరి ఎ.శారదరాణి, ప్రకాశం ఏడీఎం కేవీఎన్ ఉపేంద్రకుమార్, కృష్ణ ఏడీఎం ఎల్.నిత్యానందం, రామచంద్రాపురం ఏఎంసీ సెక్రెటరి పి. వాసుదేవరావు, అంబాజీపేట సెక్రెటరి ఐ.రమేష్, మంగళగిరి గ్రేడ్-1 సెక్రెటరి ఏపీ భాస్కరరెడ్డి, రేపల్లె ఏఎంసీ సెక్రెటరి జి.వేణుగోపాలకృష్ణతో కమిటీని మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత ఏర్పాటు చేశారు.

రెండు విచారణలతో అష్టదిగ్బంధం

ఓ వైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన బృందం వందల సంఖ్యలో ఫైళ్లను మిర్చియార్డు నుంచి తీసుకెళ్లారు. అలానే కమీషన్ వ్యాపారస్తులు, యార్డు అధికారులు, సిబ్బందిని విచారించారు. వీటన్నింటిపై ఒక నివేదిక రూపొందించి విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ ద్వారా ప్రభుత్వానికి పంపేందుకు చర్యలు చేపట్టారు.

ఫిర్యాదులో అభియోగాలు ఇలా...

● మిర్చియార్డులో ఏటా రూ.16 వేల కోట్ల లావాదేవీలు జరుగుతున్నా లెక్కల్లో మాత్రం రూ.8 వేల కోట్ల వరకే చూపిస్తున్నారు. దీనివలన ఏటా రూ.8 వేల కోట్ల మార్కెట్ ఫీజు ఆదాయానికి గండి పడుతుంది.

● ఈ-కొనుగోలు యాప్ ద్వారా కమిషన్ వ్యాపారులకు కేటాయించిన షాపుల అద్దెలను తగ్గించే విషయంలో అవినీతి జరిగింది.

● 2023లో లైసెన్సుల రెన్యువల్, పార్టనర్‌షిప్ డీడ్‌ల బదిలీ చేసే విషయంలో రూ. కోట్ల నగదు చేతులు మారింది.

● కారం మిల్లుల్లో యథేచ్ఛగా కల్తీకారం ఉత్పత్తి జరుగుతున్నా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

● మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సిఫార్సు ద్వారా కొంతమంది ఉద్యోగాలు పొంది కనీసం రిజిష్టర్‌లో సంతకం చేయకుండా జీతాలు తీసుకొంటున్నారు.

● 2019 జూన్, జూలై, ఆగస్టు నెలల్లో జరిగిన మిర్చి విక్రయాల్లో లక్షల టిక్కీలు లెక్కలోకి రాలేదు.

జోగి రమేష్ బంధువులమంటూ జేసీబీ లాక్కున్నారు

● 39వ రోజు ప్రజాదర్బార్‌కు భారీగా అర్జీదారులు



వినతి పత్రం స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్

తాడేపల్లి, అక్టోబరు 2: గాంధీ జయంతి నాడు సైతం ఉండవల్లి నివాసంలోని నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు అర్జీదారులు వెల్లువెత్తారు. బుధవారం 39వ రోజు పలువురు తమ సమస్యలను మంత్రి లోకేశ్‌కు విన్నవించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

పింఛన్ అందించి ఆదుకోవాలి..

దీర్ఘకాలిక వ్యాధితో బాధ పడుతున్న తన కుమారుడికి పింఛన్ అందించి ఆదుకోవాలని తాడేపల్లి మహానాడుకు చెందిన జి.రవీంద్రరెడ్డి విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు పోగొట్టుకున్న తనకు వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన బి.ఉష కోరారు. ఇటీవల సంభవించిన వరదలకు మగ్గం దెబ్బతిని నష్టపోయానని మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన ఎస్.వీరాంజనేయులు చేశారు. ఉద్యోగం పేరుతో లక్షలు వసూలు చేసి మోసగించిన కురగంటి జాన్‌పై చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జ్యోతుల మహేష్‌బాబు ఫిర్యాదు చేశారు. ఎంబీఏ చదివిన తనకు ఉద్యోగావకాశం కల్పించి ఆదుకోవాలని మహానాడుకు చెందిన ఎం.చిన్న చెన్నయ్య కోరాడు.

అద్దె కూడా ఎగ్గొట్టారు..

ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లికి చెందిన తలారి రంగారావు మంత్రి లోకేశ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ పేరు చెప్పి అద్దె ప్రాతిపదికన తానిచ్చిన జేసీబీని వైసీపీ నేతలు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతోపాటు అద్దె కూడా ఎగొట్టారని ఫిర్యాదు చేశారు. వైసీపీ పాలనలో టాటా హిటాచి ఎస్కవేటర్‌ను అప్పటి జి.కొండూరు వైసీపీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యుడు సాంబశివరావుకు అద్దెకు ఇచ్చానన్నారు. కొంతకాలం అద్దె చెల్లించిన సదరు వ్యక్తులు అనంతరం జోగి రమేష్ బంధువులమంటూ బెదిరించడంతోపాటు కులం పేరుతో దూషించి జేసీబీని బలవంతంగా లాక్కున్నారన్నారు. తప్పక న్యాయం చేస్తానని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. మంగళగిరి బైపాస్ వద్ద తాను కొనుగోలు చేసిన 380 చ.గ స్థలాన్ని నకిలీ దస్తావేజులు సృష్టించి స్థానికంగా ఉండే మాజీ కౌన్సిలర్ శివశంకర్, కమలాకర్, వంశీ కబ్జా చేశారని గుంటూరు భరత్‌పేటకు చెందిన వెంకట వీరాజీ ఫిర్యాదు చేశారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-14 జట్లు ఎంపిక

కారంపూడి, అక్టోబరు 2: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ - 14 బాలుర, బాలికల జట్లను బుధవారం స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంపిక చేసినట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్ణరాజు తెలిపారు. బాలుర జట్టులో ఎం.కేశవ (కారంపూడి), ఎం.రవికిరణ్ (ఒప్పిచర్ల), డి.అఖిల్ (కారంపూడి), బి.ఆంజనేయులు నాయక్ (వినుకొండ), ఎ.కమేలేష్ (నరసరావుపేట), షేక్ నబి రసూల్ (నకరికల్లు), డి.కిరణ్‌కుమార్ (క్రోసూరు), వి.మనోహర్ (ఒప్పిచర్ల), బి.జీవన్ (కారంపూడి), బి .రాజు (వింజనంపాడు), సీహెచ్.లక్ష్మణ్ (తాడికొండ), ఎం.శ్రీకాంత్ (ఈపూరు) ఎంపికైనట్లు చెప్పారు. బాలికల జట్టులో టి.ఉమా హర్షిత (చెరుకుపల్లి), బి.లక్ష్మీ ప్రసన్న (ఒప్పిచర్ల), ఎం.సంజన మాధురి (మంగళగిరి), వైష్ణవి (ఎస్‌బీపురం), జె.నాగవేణి (వినుకొండ), వి.దేవి (కారంపూడి), వై.హర్షిత (కారంపూడి), కె.పద్మ (రెంటచింతల), బి.శ్రీలక్ష్మి (రొంపిచర్ల), బి.ఐశ్వర్య (చిలకలూరిపేట), బి.చౌడేశ్వరి (రెంటాల), పి.దీక్షిత (నరసరావుపేట) ఎంపికైయ్యారని తెలిపారు. ఎంపికైన బాల, బాలికలకు రాష్ట్ర స్థాయి పోటీలను స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లోనే నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ బాలునాయక్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మోదీన్‌సా, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భద్రారెడ్డి, పుల్లయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు చిన రత్తయ్య, జనముల శ్రీను, చిరంజీవిరావు, బండ్ల ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులిచింతల ప్రాజెక్టుపై మొసళ్ల సంచారం



అచ్చంపేట, అక్టోబరు 2: మండలంలోని పులిచింతల ప్రాజెక్టు వద్ద మొసళ్లు సంచరిస్తున్నాయి. బుధవారం తెల్లవారుజామున పులిచింతల ప్రాజెక్టుపై మొసలి సంచరించడంతో దానిని చూసిన వారు భయానికి లోనయ్యారు. తెల్లవారుజామున 4 గంటలకు బ్యాక్ వాటర్ నుంచి వచ్చిన మొసలి ప్రాజెక్టుపై సంచరించింది. స్థానికులు ప్రాజెక్టు సిబ్బందికి తెలియజేయడంతో వారు మొసలి నీటిలోకి పోయేలా చర్యలు చేపట్టారు. కృష్ణానదిలో స్నానానికి వెళ్లే వారు, వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ప్రాజెక్టుపై లైటింగ్ సరిగా లేకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

బుర్రిపాలెం రోడ్డులో యువకుడు దారుణ హత్య



సంఘటనా స్థలంలో కోటేశ్వరరావు మృతదేహం

తెనాలి రూరల్, అక్టోబరు 02: బుర్రిపాలెం రోడ్డులో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. తెనాలి - బుర్రిపాలెం రోడ్డు ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఇంజినీరింగ్ కళాశాలకు సమీపంలో స్థలాల్లో చుట్టూ ఎత్తుగా పెరిగిన ముళ్ల పొదలు, గడ్డిజాతి మొక్కలతో కప్పిఉన్న ప్రాంతం ఉంది. ఆ ప్రాంతంలో ఎక్కువగా గంజాయి, మద్యం, పేకాట, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని స్థానికులు చెబుతున్నారు. అయితే అదే ప్రాంతం మీదుగా వాకింగ్ ట్రాక్‌లా రోడ్డు ఉండటంతో ఉదయం పూట వాకర్స్ వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో వాకర్స్‌కి భయానక దృశ్యం తారసపడింది. మెడ, ఛాతిభాగంలో బలంగా పొడిచిన రక్త గాయాలతో మృతి చెందిన యువకుడిని గుర్తించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు విచారణ ప్రారంభించారు. మృతి చెందిన యువకుడు బుర్రిపాలెం గ్రామానికి చెందిన పోలిశెట్టి కోటేశ్వరరావు (34)గా గుర్తించారు. గతంలో తెనాలి పట్టణంలోని పలు పోలీస్ స్టేషన్లలో జీబుకు డ్రైవర్‌గా పని చేశాడు. తదుపరి ఇక్కడి నుంచి హైదారాబాద్‌కు వెళ్లి బౌన్సర్‌గా స్థిరపడ్డట్టు సమాచారం. 15 రోజుల క్రితం స్వగ్రామం బుర్రిపాలెంకు వచ్చినట్లు తేలింది. కాగా మృతుడికి తల్లి, సోదరుడు ఉన్నారు. మంగళవారం సాయంత్రం సోదరుడికి ఫోన్ చేసిన కోటేశ్వరరావు రాత్రికి ఇంటికి రావడంలేదని కంగారు పడవద్దని చెప్పాడు. తెల్లవారే సరికి శవంగా మారడంతో తల్లి, సోదరుడు దిగ్భ్రాంతికి గురయ్యారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



ధర్నా చేస్తున్న వారితో మాట్లాడుతున్న ఎస్ఐ వాసు

కారంపూడి, అక్టోబరు 2: పట్టణ శివారులోని సింగరెట్ల తండాకు చెందిన బాణావత్ గోపినాయక్ (35), హనిమిబాయి దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. పొలం పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఈ దంపతుల మధ్య కొంతకాలంగా మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో వారం రోజుల క్రితం గోపినాయక్ కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగాడు. స్థానికంగా ప్రైవేటు వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గోపినాయక్ మంగళవారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు బుధవారం మృతదేహంతో కారంపూడి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ప్రధాన రహదారిపై కూర్చొని తమకు న్యాయం చేయాలని ధర్నా చేశారు. ఎస్ఐ వాసు సంఘటనా ప్రాంతానికి చేరుకొని ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు. తమ కుమారుడు మరణానికి కోడలు హనిమిబాయి, ఆమె తల్లిదండ్రులే కారణమని మృతుని తల్లిదండ్రులు ఆరోపించారు. కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని ఎస్ఐ చెప్పడంతో వారు ధర్నాను విరమించి మృతదేహాన్ని తీసుకొని వెళ్లిపోయారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

తెనాలి క్రైం, అక్టోబరు 2 : రైలు నుంచి జారి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెనాలి జీఆర్‌పీ ఎస్ఐ జి.వెంకటాద్రి బుధవారం తెలిపారు. తెనాలి-విజయవాడ ప్రధాన రైలు మార్గంలోని ఆత్మకూరు-విప్పటం లెవల్ క్రాసింగ్ వద్ద ట్రైన్ నంబరు 12510 గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారి పడి మృతి చెందాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

తెనాలి రూరల్, అక్టోబరు 2: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. మండలంలోని కొలకలూరు ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో బొలోరా వాహనంలో 100 బస్తాలు (ఒక్కో బస్తా 50 కేజీలు), పెదరావూరులో మరో బొలోరా వాహనంలో 50 బస్తాలు లోడ్‌తో వెళ్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.55 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00



బాపట్ల వార్తలు

జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గాంధీజీ

● కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, అక్టోబరు 2 : జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు మహాత్మాగాంధీ అని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. మహాత్మాగాంధీ 154వ జయంతిని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. గాంధీజీ పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అహింస వాదంతో భారతజాతికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన యుగపురుషుడిగా మహాత్మాగాంధీచరిత్రలో నిలిచిపోయారన్నారు. అహింస వాదంతో గొప్ప ఉద్యమాలు నడిపిన గాంధీజీ ప్రజలందరికి స్ఫూర్తిగా నిలిచారని జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి.గ్లోరియా, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏవో జీవి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సైనికులను గౌరవించుకోవాలి : కలెక్టర్

బాపట్ల, అక్టోబరు 2 : ప్రకృతిని పరిశుభ్రంగా ఉంచుతూ మనల్ని కాపాడుతున్న పారిశుధ్య సైనికులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్వచ్ఛతాహీ సేవ ముగింపు కార్యక్రమం బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య పనులు నిర్వహించిన 90 మంది కార్మికులను సత్కరించి సన్మానించారు. పురపాలక సంఘం, బాపట్ల రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కిట్‌లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు కాల్వలలో చెత్తచెదారం వేయరాదని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. వరద సమయంలో జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె ప్రాంతాలలో పారిశుధ్యకార్మికులు అందించిన సేవలు మరువలేనివన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వారికి రావాల్సిన ప్రయోజనాలు, బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు.



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి, ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

ప్రతి పారిశుధ్య కార్మికుడికి రూ.5 వేలు : వేగేశన

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో సేవలందించిన 90 మంది బాపట్ల మున్సిపల్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున తన సొంత డబ్బులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మహాత్మాగాంధీ ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. బాపట్ల మున్సిపాలిటికి బెస్ట్‌మున్సిపాలిటి అవార్డు పొందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం వరద ప్రాంతంలో సేవలందిస్తూ చేయి విరిగిన కీర్తి సుబ్రహ్మణ్యంకు మున్సిపాలిటి నుండి రూ.10 వేల ఆర్థికసాయం అందజేయగా తన వంతుగా రూ.20 వేలు అందజేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి.గ్లోరియా, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బి.ఎస్.నారాయణభట్టు, దాత ఎన్జీవోస్ అసోసియేషన్ కోశాధికారి పానకాల రాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు జి.గిరిజారాణి, అల్లం గోపికృష్ణ, భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, రెడ్‌క్రాస్ నాయకురాలు డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుందామంటూ గాంధీజీకి వినతి



మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వినతిపత్రం ఉంచుతున్న సీఐటీయూ నాయకులు

బాపట్ల, అక్టోబరు 2 : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుందామంటూ సీఐటీయూ నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను కేంద్రప్రభుత్వం విరమించుకోవాలన్నారు. గాంధీజయంతి రోజున మహాత్ముని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన విరమించుకునేట్లు బుద్ధి ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, పట్టణాధ్యక్షకార్యదర్శులు ఓ.లక్ష్మణ్, జె.శామ్యూల్, కె.శరత్, కుమార్, రవికిరణ్, శ్రీనివాసరావు, భాస్కరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ సత్యాగ్రహ దీక్షలు



సత్యాగ్రహ దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకులు

బాపట్ల, అక్టోబరు 2 : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర యూటీఎఫ్ పిలుపు మేరకు బాపట్ల మున్సిపల్ కార్యాలయ సమీపంలో బుధవారం సత్యాగ్రహదీక్షలు ప్రారంభించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జడ వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘనాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సమస్యలను తీర్చాలని, ప్రమోషన్‌లు ఇవ్వాలని, బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులకి అర్బన్ ఎంఈవోగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్లాప్‌మిత్రలకు ఘనసన్మానం



క్లాప్ మిత్రలను సన్మానిస్తున్న ఎంపీడీవో ఐ.సత్యనారాయణ, ఈవోపీఆర్డీ పద్మజ

పిట్టలవానిపాలెం, అక్టోబరు 2 : మండలంలోని అల్లూరు గ్రామసచివాలయ పరిధిలో బుధవారం స్వచ్ఛతాహీ సేవ వంద రోజుల కార్యక్రమం పూర్తయిన సందర్భంగా మహాత్మా గాంధీజయంతిని పురస్కరించుకొని పిట్టలవానిపాలెం ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఐ.సత్యనారాయణ క్లాప్‌మిత్రలను ఘనంగా సత్కరించారు. డంపింగ్‌యార్డు పరిధిలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అల్లూరు గ్రామసర్పంచ్ ఉప్పు చెంచు లక్ష్మి, మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ బి.మధుసూధనరెడ్డి, ఈవోపీఆర్డీ కె.పద్మజ, కార్యదర్శి దాసరి శివకుమార్, సచివాలయ కార్యదర్శి అరుణబాబు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీమహర్షి ఆశ్రమ గోశాలలో సామూహిక పితృతర్పణాలు

బాపట్ల, అక్టోబరు 2 : మండలంలోని శ్రీమహర్షి ఆశ్రమగోశాలలో మహాలయ అమావాస్యను పురస్కరించుకొని బుధవారం సామూహిక పితృతర్పణాలు ఇవ్వటం జరిగింది. గోమాతను పూజించి గోముఖంగా పితృదేవతలకు తర్పణాలు ఇచ్చారు. కార్యక్రమానికి గూడభట్లుశర్మ, బి.బాబునాగేంద్ర, శ్రీహరి నారాయణ, పట్టెం పున్నయ్య, వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, వెలగా గోపినాథ్, మల్లిశెట్టి భ్రమరాంబ, వెలగ ప్రసన్నదేవి, బుర్లె భాగ్యలక్ష్మి, కొమ్మినేని ఉషా, డి.వెంకటరమణ పాల్గొని శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ద్విచక్ర వాహనదారులకు అవగాహన

బాపట్లరూరల్, అక్టోబరు 2 : బాపట్ల మండలం వెదుళ్ళపల్లి సెంటర్ వద్ద ద్విచక్రవాహనదారులకు బాపట్ల పోలీసులు రోడ్డు ప్రమాదాలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల డీఎస్పీ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని వాహనదారులకు సూచనలను చేశారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ, వెదుళ్ళపల్లి ఎస్ఐ పి.జనార్ధరావు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



భీమావారిపాలెంలో గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, జిట్టా ప్రమీలారాణి తదితరులు

బాపట్ల, అక్టోబరు 2 : మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోరారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని భీమావారిపాలెం, గడియారస్తంభంసెంటర్‌లోని గాంధీజీ విగ్రహాలకు పార్టీశ్రేణులతో కలిసి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ భావితరాల కోసం మహాత్మాగాంధీ చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ అందేల మల్లేశ్వరరావు, జిట్టా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రేయ, శీలం శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, బండి శ్రీనివాసరావు, భీమా లీలాకృష్ణ, మాజీ కౌన్సిలర్ భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, దుర్గాప్రసాద్, టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, జి.గిరాజారాణి, మాజీ ఎంపీపీ దాసరి యోహాను, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, మువ్వల శ్రీనివాసరావు, చేజర్ల సతీష్, యార్లగడ్డ భీముడు, దగ్గుమల్లి కిరణ్‌కుమార్, కూచిపూడి ఝాన్సీరాణి, షేక్ నజ్మా, చెన్నుపాటి హైమావతి, దగ్గుమల్లి రాణి, శీలం రమేష్‌బాబు, నాగరాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

● మహాత్మాగాంధీజయంతి కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కలెక్టర్ జె.వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, ఆర్డీవో పి.గ్లోరియా, డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, మున్సిపల్ డీఈ కె.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, నాగరాజు, డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి, జీఎస్.నారాయణభట్టు, పానకాల రాయుడు తదితరులు పాల్గొని గాంధీజీ పటానికి పుష్పాంజలి ఘటించారు.



గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న జడ్జీలు జి.వాణి, ఎం.పవన్‌కుమార్, జి.రుక్మిణి, న్యాయవాదులు

● బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యలంకరోడ్డులోని పాతకోర్టు భవనసముదాయం దగ్గర మహాత్మాగాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.పవన్‌కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణిలు న్యాయవాదులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. గాంధీజీ తీసుకొచ్చిన ఎన్నో సామాజిక సంస్కరణలు మహిళా సాధికారితకు పట్టంకట్టాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, న్యాయవాదులు ఎన్.నరసింహారావు, జెడ్ బాషా, ఆర్.వెంకటేశ్వర్లు, డి.భాస్కరరావు, కె.అవినాష్, కె.శేషుకుమార్, శ్రీరామమూర్తి, జాకబ్, నాగమోహిని తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని వివేకానంద కాలనీలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కార్యాలయంలో మహాత్మాగాంధీజయంతి నిర్వహించారు. సీనియర్ నాయకులు పఠాన్ రాజేష్ పార్టీశ్రేణులతో కలిసి గాంధీజీ పటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దగ్గుమల్లి కిరణ్‌కుమార్, జి.కనకదుర్గప్రసాద్, ఏడుకొండలు, ఉయ్యాల శివ, బుచ్చిబాబు, సంగీత ప్రసాద్, పి.బోయాజ్ తదితరులు పాల్గొన్నారు.

● బాపట్ల వ్యవసాయ కళాశాలలో మహాత్మాగాంధీ జయంతిని అసోసియేట్ డీన్ డాక్టర్ డాక్టర్ పి.ప్రసూనా రాణి అధ్యక్షతన నిర్వహించారు. గాంధీజీ సత్యాగ్రహ స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐవీవై రామారావు, డాక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసులు, డాక్టర్ మండవ శ్రీనివాసరావు, డాక్టర్ కె.విజయప్రకాష్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

● డాక్టర్ ఎన్టీఆర్ ఆహారవిజ్ఞాన సాంకేతిక కళాశాలలో మహాత్మాగాంధీ జయంతి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ప్లాస్టిక్ నిర్మూలన పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లెస్సీ సాగర్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● బాపట్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి గాంధీజీ సేవలను కొనియాడారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోళ్ళపూడి ఉపేంద్రగుప్తా, కార్యదర్శి వెజండ్ల శ్రీనివాసరావు, ఏలూరి హరిబాబు, శంకరశెట్టి రమేష్‌బాబు, బుర్లె రామసుబ్బారావు, కొత్త ఆంజనేయ వరప్రసాద్, కొల్లా శ్రీనివాసరావు, కోళ్ళపూడి సురేష్ పాల్గొన్నారు.

● సాహితిభారతి, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ఎం.జాకబ్ తదితరులు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.మాల్యాద్రిరావు, కామరాజు కాళీదాసు, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, అక్టోబరు 2 : పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చందోలు గ్రామ టీడీపీయువనాయకుడు సయ్యద్ నిజాం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మహాత్మాగాంధీ జయంతి జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కనుమూరి సాంబమూర్తిరాజు, బేతాళం నరసరాజు, మహ్మద్‌రజాక్, షేక్.మీరా, కలకోట చక్రధర్‌రెడ్డి, గూడారు వెంకయ్య, రాజేష్, పమిడి వెంకటరామయ్య, చెరుకూరి ఆనందమోహన్, గోపి తదితరులు పాల్గొన్నారు.



శాఖా గ్రంథాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి మోర్ల శ్రీనివాసరావు తదితరులు

పిట్టలవానిపాలెం శాఖా గ్రంథాలయంలో అధికారి మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పొన్నూరు శ్రీనివాసరావు, విజయరామరాజు, ఆర్య వైశ్యసంఘ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలు, కళాశాలలు, పాఠశాలలు, ఆయా గ్రంథాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీజీ జయంతి నిర్వహించారు.

పిట్టలవానిపాలెం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలలో, శాఖా గ్రంథాలయాలలో భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

● కర్లపాలెం, అక్టోబరు 2 : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, పలు పాఠశాలలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కర్లపాలెంలోని శ్రీవాసవి ఆర్యవైశ్యకల్యాణ మండపం ముందు ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకి టీడీపీ మండల అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, పార్టీ అధ్యక్షుడు షేక్ బాజి, మాజీ ఎంపీటీసీ బెజ్జం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు ఎ.ప్రకాశరావు, కె.దాసు, పఠాన్ కరీముల్లాఖాన్, కోఆప్షన్ మాజీ సభ్యులు బాషా, మాజీ సర్పంచ్ డానీయేలు, మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత, బాలశంకరరెడ్డి, శవనం శ్రీనివాసరెడ్డి, నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు భూపతిరావు, నేతలు

మండలంలోని పలుపంచాయతీలలో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఆయా పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దుశ్శాలువా, పూలమాలలతో ఘన సన్మానం చేసి దుస్తులను అందజేశారు. కర్లపాలెం, యాజలి, దమ్మనవారిపాలెం, కొత్తనందాయపాలెం తదితర పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, ఎంపీపీ వనజ, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకుమారి, కంకిపాటి నాగరాజు, అమీర్‌బేగ్, ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 2 : వరదకు నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని పెసర్లంకలో బాధిత కుటుంబాలకు బుధవారం దుప్పట్లు, దుస్తులు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు కె.ధనలక్ష్మి, ఉమామహేశ్వరరావు, నరసింహారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మణిలాల్, సుధాకర్, నాయకులు మనోజ్, ఝాన్సీ, ధనలక్ష్మి, ధర్మరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, రామస్వామి, ముమ్మనేని నాగేశ్వరరావు, సుబ్బారావు, నాగరాజు పాల్గొన్నారు.

తీరంలో పారిశుధ్య కార్యక్రమాలు

బాపట్ల, అక్టోబరు 2 : డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సూర్యలంక సముద్రతీరంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ మహాత్మాగాంధీ పటానికి పుష్పాంజలి ఘటించారు. తీరంలోని వ్యర్థాలు తొలిగించి పర్యాటకులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే ప్రమాదాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్‌వి హేమకుమార్, డాక్టర్ కె.కృపావతి, డాక్టర్ డి.విజయ్‌కుమార్, డాక్టర్ బి.రాజకిరణ్, డాక్టర్ ఎన్.అశోక్‌కుమార్, డాక్టర్ కె.లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్యలంక తీరంలో వ్యర్థాలు ఏరివేస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

కొండుభొట్లపాలెంలో గ్రామసభ

బాపట్ల, అక్టోబరు 2 : మండలంలోని కొండుభొట్లపాలెం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సభకు టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పల్లంజీవన్, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



విద్యుత్ దీపాలతో జంపని రామేశ్వరాలయం

వేమూరు, అక్టోబరు 2 : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మండల పరిధిలోని ఆలయాలను ముస్తాబు చేశారు. చరిత్ర ప్రసిద్ధిగాంచిన చావలి వాలేశ్వరాలయం, జంపని రామేశ్వరాలయం, వేమూరు రామలింగేశ్వర ఆలయం, పెరవలి, చదలవాడ, అబ్బనగూడవల్లి, బూతుమల్లి, చంపాడు, వరహాపురం, బలిజేపల్లిలోని శివాలయాలలో వార్షిక ఉత్సవాల నిర్వహణకు గాను ఆలయాలను తైలవర్ణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన పూజల అనంతరం కలశస్థాపన చేయనున్నారు. శివునికి అభిషేకం అనంతరం పార్వతీదేవి రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. జంపని చెన్నకేశవాలయం, చావలిలోని 8 దిక్కులా ఉన్న రామ మందిరాలలో వార్షిక ఉత్సవాల నిర్వహణకు పందిళ్లు నిర్మించి వాటిలో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. దసరా వరకు శ్రీచక్ర అర్చనలు, కుమారి పూజలతో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

చినపులివర్రులో టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

కొల్లూరు, అక్టోబరు 2 : తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. చినపులివర్రు శివాలయంలో బుధవారం గ్రామ పుర వీధుల్లో భక్తులు గోవింద నామాలతో నగర సంకీర్తన నిర్వహించారు. ప్రజల్లో ధార్మిక చైతన్యం, భక్తిభావం నెలకొల్పడం కోసం టీటీడీ, ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ధర్మ ప్రచారక్ కూచిబొట్ల సూర్యనారాయణశర్మ తెలిపారు. శుక్రవారం వరకు గ్రామంలో ధార్మిక కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అరుణకుమారి, లక్ష్మీగాయత్రి, నాగమణి, రాజకుమారి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరులో మద్యం సీసాలు స్వాధీనం

అమృతలూరు, అక్టోబరు 2 : అక్రమంగా తరలిస్తున్న 196 క్వార్టర్ మద్యం సీసాలను మంగళవారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమృతలూరులోని పాంచాళవరం రోడ్డులో చిలకా సుధాకర్, తురుమెళ్ళ ప్రేమ్‌కుమార్ మద్యం సీసాలు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జానకిహర్షవర్ధన్ తెలిపారు. వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు.



గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అనగాని శివప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు

మహాత్మాగాంధీకి ఘన నివాళి

రేపల్లె, అక్టోబరు 2: స్థానిక ఓల్డు టౌన్‌లోని గాంధీ విగ్రహానికి మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, ఆర్యవైశ్యసంఘ నాయకులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి సేవలను కొనియాడారు. యువత వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆలపాటి వేణుగోపాల్, టీకేవీగుప్తా, యెండూరి రాజేష్, బాలు, ఈశ్వరరావు, పొన్నూరి గౌరీరామకుమారి, సుగ్గుల సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, చైర్‌పర్సన్ కట్టా మంగా, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ సీఐ మల్లికార్జునరావు, పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు, బీజేపీ సీనియర్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● చెరుకుపల్లి, అక్టోబరు 2 : మహాత్మాగాంధీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బాపట్ల డివిజనల్ పంచాయతి మాజీ అధికారి తాతా శంకరరావు అన్నారు. గుళ్ళపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రం మురళి, పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా పలు పంచాయతీ, ప్రైవేటు కార్యాలయాల్లో గాంధీ జయంతి నిర్వహించారు.

● భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 2 : జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది నివాళులర్పించారు. గాంధీజీ జీవితమే గొప్ప సందేశమని, విద్యార్థులందరూ గాంధీజీ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జంపనిలో మహాత్మాగాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘీయులు

● వేమూరు, అక్టోబరు 2 : మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేమూరు, జంపని గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కే.వెంకటరాధా మధుసూదనరావు, సంఘ గౌరవ అధ్యక్షుడు బీ.ప్రభాకరరావు, గౌరవ సలహాదారు కే.మస్తాన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు, వేమూరు, జంపని సర్పంచ్‌లు వరుసగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, పెదమరియమ్మ పాల్గొన్నారు.

● అమృతలూరు, అక్టోబరు 2 : మహనీయుల సిద్ధాంతాలను నేటి తరంతో పాటు, ప్రజలు ఆచరించాలని తహసీల్దార్ కూచిపూడి నెహ్రుబాబు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు వెలువోలు మదన మోహనరావు, పార్టీ నాయకులు కొత్తపల్లి రవీంద్రబాబు, నార్ల శ్రీనివాసరావు, జ్యోతుల సాయి, బాబు, తాతా నాగేశ్వరరావు, నాగళ్ళ అనందబాబు పాల్గొన్నారు. గోవాడ శ్రీ బాలకోటేశ్వర ఆర్యవైశ్య అన్నదానం సత్రం వద్ద కొత్తమాసు సాంబశివరావు, మురళీకృష్ణ, తాండవకృష్ణ, చీమకుర్తి మోహనవెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు



యడ్లపల్లిలో 1941 నాటి గాంధీ విగ్రహం

చుండూరు, అక్టోబరు 2 : మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా యడ్లపల్లిలోని గాంధీజీ విగ్రహం వద్ద గ్రామస్తులు, ఉద్యోగులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఒక్క గ్రామం నుంచి 14 మంది స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. ఈ గ్రామంలో 1941 ఫిబ్రవరి 7న గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని అప్పటి నుంచి పవిత్రంగా కాపాడుకుంటున్నారు. ప్రతి ఏడాది గాంధీ జయంతి, ఆగస్టు 15కి ఈ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. గాంధీజీ విగ్రహానికి ప్రతి ఏడాది రంగులు వేసి జాగ్రత్తగా సంరక్షించుకుంటున్నారు.

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



కౌలు రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణ

కొల్లూరు, అక్టోబరు 2 : వరదల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిలుమూరులంకలో బుధవారం కౌలు రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టపరిహారం ఇస్తామన్న ముఖ్యమంత్రి హామీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ-క్రాప్ ఆన్‌లైన్ కాలేదనే సాకుతో కౌలు రైతులను గుర్తించడం లేదని, భూ యజమాని పేరుతోనే పంట నష్టం నమోదు చేయడం వల్ల కౌలు రైతులకు పరిహారం అందకుండా పోయిందని విమర్శించారు. లంక గ్రామాల్లో వరదల కారణంగా కంద, అరటి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఒక్కో పంట సాగు వ్యయం రూ.1.50 లక్షలు అయిందని, ప్రభుత్వం మాత్రం ఎకరాకు రూ.14 వేలు మాత్రమే నష్టపరిహారంతో సరిపుచ్చడం సబబు కాదన్నారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న విజయవాడలో నిర్వహించే రాష్ట్ర సదస్సులో పాల్గొనాలని కోరారు. కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టీ.సురేష్, కౌలు రైతు నాయకులు జే.వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటితం కావాలి

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 2 : చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటితం కావాలని కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.బాలాజీ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని స్థానిక రథం సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. బాలాజీ మాట్లాడుతూ నేతన్నల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలతో చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, నేతన్నలకు ఉపాధి కరువై ఆకలి చావులకు గురవుతున్నారన్నారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద చేనేత సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేనేత సంఘం నాయకులు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, వీరమోహనరావు, కార్మికులు పార్థసారది, ప్రసాద్, కె.నాగభూషణం పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న చేనేత, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు

దిక్సూచి DIKSUCHI

ఎన్ఐడీలో బీ డిజైన్



అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ)- బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఆంధ్రప్రదేశ్ సహా అహ్మదాబాద్, హరియాణా, మధ్యప్రదేశ్, అసోం క్యాంపస్‌లలో బీ డిజైన్ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. దీని వ్యవధి నాలుగేళ్లు. ఈ ప్రోగ్రామ్‌ను ఆంగ్ల భాషలో నిర్వహిస్తారు. డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (డీఏటీ) ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఇందులో ప్రిలిమ్స్, మెయిన్స్ దశలు ఉంటాయి. ప్రిలిమ్స్‌లో అర్హత పొందినవారిని మెరిట్ ప్రకారం షార్ట్‌లిస్ట్ చేస్తారు. ప్రతి కేటగిరీలో సీట్ల సంఖ్యకు మూడు రెట్లమందిని మెయిన్స్‌కు అనుమతిస్తారు. ప్రిలిమ్స్, మెయిన్స్ స్కోర్ ఆధారంగా తదుపరి అడ్మిషన్ ప్రక్రియ నిర్వహిస్తారు.

బీ డిజైన్

విభాగాలు: యానిమేషన్ ఫిల్మ్ డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, ఫిల్మ్ అండ్ వీడియో కమ్యూనికేషన్, గ్రాఫిక్ డిజైన్, సిరామిక్ అండ్ గ్లాస్ డిజైన్, ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్.

సీట్లు: అహ్మదాబాద్ క్యాంపస్‌లో 125 సీట్లు; ఆంధ్రప్రదేశ్, హరియాణా, మధ్యప్రదేశ్, అసోం క్యాంపస్‌లలో ఒక్కోదానిలో 75 సీట్లు ఉన్నాయి. విదేశీ విద్యార్థుల కోసం అహ్మదాబాద్ క్యాంపస్‌లో 19 సీట్లు, మధ్యప్రదేశ్ క్యాంపస్‌లో 11 సీట్లు, హరియాణా క్యాంపస్‌లో 11 సీట్లు అదనంగా ఉన్నాయి.

అర్హత: అభ్యర్థులు 2004 జూలై 1 తరవాత జన్మించి ఉండాలి. సీబీఎస్ఈ/ఐబీ/ఐసీఎస్ఈ/ఇతర గుర్తింపు పొందిన బోర్డుల నుంచి 2024-25 విద్యా సంవత్సరం నాటికి సైన్స్, ఆర్ట్స్, కామర్స్, హ్యూమానిటీస్ గ్రూప్‌లతో ఇంటర్/పన్నెండో తరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. 2025లో చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా అర్హులే. వీరు 2025 జూలై 15 నాటికి మార్కుల పత్రాలు సబ్మిట్ చేయాలి. నేషనల్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించే రెండేళ్ల 'జాయింట్ సర్వీసెస్ వింగ్ కోర్సు' ఉత్తీర్ణులు; నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐఓఎస్) నుంచి కనీసం అయిదు సబ్జెక్టులతో సీనియర్ సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్ ఉత్తీర్ణులు; హెచ్ఎస్‌సీ ఒకేషనల్ ఎగ్జామ్ పాసైనవారు; బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే మూడేళ్ల డిప్లొమా కోర్సులు పూర్తిచేసినవారు; జనరల్ సర్టిఫికెట్ ఎడ్యుకేషన్(జీసీఈ) అడ్వాన్స్‌డ్ లెవెల్ ఎగ్జామ్(లండన్/శ్రీలంక) ఉత్తీర్ణులు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

డీఏటీ వివరాలు: ప్రిలిమ్స్‌ను పేపర్-పెన్సిల్/పెన్ విధానంలో నిర్వహిస్తారు. టెక్స్, విజువల్స్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. పరీక్ష వ్యవధి వివరాలను అడ్మిట్‌కార్డ్‌లో తెలియజేస్తారు. మెయిన్స్ ఎగ్జామ్‌ను స్టూడియో సెటప్ ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. ఇందులో మల్టిపుల్ టెస్ట్‌లు ఉంటాయి. ప్రిలిమ్స్ స్కోర్‌కు 40 శాతం, మెయిన్స్ స్కోర్‌కు 60 శాతం వెయిటేజీ ఇస్తారు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.3,000; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1500; విదేశీ విద్యార్థులకు రూ.5,000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబరు 3
- **ఎడిట్ విండో ఓపెన్:** డిసెంబరు 4 నుంచి 9
- **ప్రిలిమ్స్ అడ్మిట్ కార్డ్‌ల డౌన్‌లోడింగ్:** డిసెంబరు 24 నుంచి
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విజయవాడ
- **ప్రిలిమ్స్ తేదీ:** 2025 జనవరి 5న
- **ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల:** బీ డిజైన్‌కు 2025 ఏప్రిల్ 1న.
- **వెబ్‌సైట్:** admissions.nid.edu

Tata Capital Pankh Scholarship Program

Description: An initiative of Tata Capital Limited aimed at providing financial support to students belonging to economically weaker sections of society to help them fulfill their academic dreams.

Eligibility: Indian students who are currently studying in Classes 11, 12 general graduation (B.Com., B.Sc., B.A., etc.), diploma and ITI courses at recognised institutions are eligible. Applicants must have scored at least 60% marks in the preceding class. The annual family income of the applicants from all sources must be less than or equal to INR 2.5 lakh.

Prizes & Rewards: Up to an amount ranging from INR 10,000 to INR 12,000 or 80% of course fees (whichever is less)

Last Date to Apply: 15-10-2024. *Application mode:* Online applications only.

Short Url: www.b4s.in/aj/TCPS27

Santoor Scholarship Programme

Description: Santoor Scholarship Programme 2024-25 aims to support the undergraduate studies of young women from disadvantaged backgrounds in the states of Andhra Pradesh, Karnataka, Telangana or Chhattisgarh.

Eligibility: Open to young women from underprivileged backgrounds residing in Andhra Pradesh, Karnataka, Telangana, and Chhattisgarh.

Applicants must have: passed Class 10 from a local government school. passed Class 12 from a government school or junior college in the academic year 2023-24. And enrolled in a full-time graduate programme starting in 2024-25.

Note:
- The full-time graduate course must have a minimum duration of 3 years.
- Students with a strong interest in pursuing higher education in humanities, liberal arts, and sciences, are strongly encouraged to apply.
- Priority will also be given to students from aspirational (backward) districts.

Prizes & Rewards: INR 24,000 per annum

Last Date to Apply: 15-10-2024

Application mode: Online applications only! Students can apply online at Buddy4study or download the application form from www.santoorscholarship.com.

Short Url: www.b4s.in/aj/SWS7

SCHOLARSHIP ALERT

Sensodyne IDA Shining Star Scholarship Programme 2024-25

Description: Haleon India, makers of Sensodyne, invites applications for the 'Sensodyne IDA Shining Star Scholarship Programme 2024-25' to support meritorious and underprivileged BDS students across India.

Eligibility:
- Open to students pursuing their first year of the Bachelor of Dental Surgery (BDS) programme from government and government-funded colleges only.
- Applicants must have scored a minimum of 60% in their Higher Secondary Education.
- Successful applicants must maintain a 60% score in every semester/year to continue availing of the benefits during their 4-year course.
- The annual family income of the applicant from all sources must not be more than INR 8,00,000.

Prizes & Rewards: INR 4,20,000 for 4 years (INR 1,05,000 per year)

Last Date to Apply: 31-10-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/SSPPS4

buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి

క్రైమ్ క్యాన్సర్ లాంటిది.. పెరగనివ్వకూడదు

'వారంలో ఎన్‌కౌంటర్ జరిగిపోవాలి' అని రావు రమేశ్ అనగానే 'వారం అక్కర్లేదు.. మూడే రోజుల్లో డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరొస్తుంది' అంటూ స్టయిలిష్ నడకతో ఎంట్రీ ఇచ్చారు రజనీకాంత్. ఆయన హీరోగా నటించిన 'వేట్టయన్.. ద హంటర్' సినిమా ఈ నెల పదిన విడుదల కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం విడుదల చేసిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. అలాగే అమితాబ్, రానా, ఫాహద్ ఫాజిల్ పాత్రల్ని కూడా ఈ ట్రైలర్‌లో పరిచయం చేశారు. 'క్రైమ్ అనేది క్యాన్సర్ లాంటిది. దానిని పెరగనివ్వకూడదు' వంటి డైలాగులు, అద్భుతమైన విజువల్స్ అలరిస్తున్నాయి. 'నన్ను ఏ పోస్టులో తిప్పి కొట్టినా నేను మాత్రం పోలీస్ వాడినే సార్.. నా నుంచి వాడిని కాపాడడం ఎవరి వల్లా కాదు' అంటూ రజనీకాంత్ డైనమిక్‌గా చెప్పే డైలాగ్ ఈ సినిమా మీద అంచనాలు పెంచేసింది. మంజు వారియర్, రోహిణి, అభిరామి, రితికా సింగ్ ఇతర ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమాను టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో సుభాస్కరన్ నిర్మించారు.



కోలుకుంటున్న రజనీకాంత్

● ఆయన ఆరోగ్యంపై ప్రధాని ఆరా

తీవ్ర అస్వస్థతకు గురై చెన్నై నగరంలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ క్రమంగా కోలుకుంటున్నారు. గురువారం డిశ్చార్జ్ అయ్యే అవకాశముందని ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి. ఇంటికి చేరిన తర్వాత ఆయన వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాల్సివుంటుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలావుండగా.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రజనీ ఆరోగ్యం గురించి ఆయన సతీమణి లతా రజనీకాంత్‌కు ఫోన్ చేసి వాకబు చేశారు.

- చెన్నై(ఆంధ్రజ్యోతి)

నాని పక్కన కేజీఎఫ్ భామ



నాని నటిస్తున్న 32వ సినిమా 'హిట్.. ద థర్డ్ కేస్'. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి నటిస్తోంది. సినిమాలో ఆమె పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉందని దర్శకుడు చెప్పారు. ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతున్న షూటింగ్‌లో శ్రీనిధి జాయిన్ అయింది. నాని, శ్రీనిధిపై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది మే ఒకటిన విడుదలయ్యే ఈ సినిమాను ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు.

శ్వాగ్ లాంటి సినిమా తీయడం కష్టం



'రాజ రాజ చోర' ఫేమ్ హసిత్ గోలి దర్శకత్వంలో శ్రీవిష్ణు, రీతూ వర్మ నటించిన చిత్రం 'శ్వాగ్'. టీ.జీ.విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ శుక్రవారం సినిమా విడుదలవుతున్న సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిష్ణు మాట్లాడుతూ "ఇది చాలా పెద్ద కథ. ఇలాంటి కథను తెరకెక్కించడం అంత ఈజీ ఏం కాదు. ఇందులో నాలుగు పాత్రలు పోషించాను. హసిత్ ఈ సినిమాను చాలా బాగా హ్యాండిల్ చేశారు" అని చెప్పారు. "గూఢచారి', 'బేబీ' 'కార్తికేయ' వంటి సినిమాల్లా.. మార్కెట్ కంటే ఎక్కువ స్పాన్ ఉన్న చిత్రం 'శ్వాగ్'. కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది" అని నిర్మాత టీ.జీ.విశ్వప్రసాద్ అన్నారు. "నిర్మాత విశ్వప్రసాద్ మేకింగ్ విషయంలో పూర్తి స్వేచ్ఛనిచ్చారు. శ్రీవిష్ణు కథను హీరోగా భావించే సినిమా చేసే గొప్ప నటుడు" అని డైరెక్టర్ హసిత్‌గోలి చెప్పారు. "ఇందులోని ప్రతీ పాత్ర కొత్తగా ఉంటుంది. సినిమా అందర్నీ ఆకట్టుకుంటుంది" అని హీరోయిన్ రీతూ వర్మ తెలిపారు.

'గాంధీ' కోసం రెహమాన్ సంగీతం



బాలీవుడ్ డైరెక్టర్ హన్సల్ మెహతా దర్శకత్వంలో మహాత్ముడి జీవితం ఆధారంగా 'గాంధీ' సిరీస్ తెరకెక్కుతోంది. గాంధీ జయంతి సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసుకుంది. ఈ సినిమాకు ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందిస్తున్నారని ప్రకటించింది. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ 'దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ జీవిత కథను ఈ సిరీస్ స్ఫూర్తిదాయక రీతిలో ప్రజెంట్ చేస్తుంది. అటువంటి గొప్ప పోరాట యోధుడి బయోపిక్‌కు సంగీతం అందించటం ఆనందంగా ఉంది" అని అన్నారు. ప్రముఖ చరిత్రకారుడు రామచంద్రన్ గుహ రాసిన 'గాంధీ బిఫోర్ ఇండియా' పుస్తకం ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కుతోంది. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది.

ట్వల్త్ ఫెయిల్‌కు ప్రీక్వెల్



విధువినోద్ చోప్రా దర్శకత్వంలో తెరకెక్కిన 'ట్వల్త్ ఫెయిల్' బయోపిక్ ప్రేక్షకుల నుంచి ఎంతటి ఆదరాభిమానాలను అందుకుందో తెలిసిందే. విక్రాంత్ మస్సే ఇందులో ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ మనోజ్ కుమార్ శర్మగా.. కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. తాజాగా, జరిగిన ఓ మీడియా సమావేశంలో.. 'ట్వల్త్ ఫెయిల్' సినిమాకు ప్రీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'జీరో సే రీస్టార్ట్' సినిమాను డిసెంబరు 13న విడుదల చేయనున్నట్టు విధువినోద్ చోప్రా ప్రకటించారు. "మొదటి భాగంలో ఉన్న నటీనటులే ఇందులోనూ కొనసాగుతారు. ఈ ప్రీక్వెల్ కథానాయకుడి బ్యాక్ స్టోరీపై ఫోకస్ చేస్తుంది. ఇందులో మనోజ్ కుమార్ జీవితాన్ని మార్చేసిన సంఘటనలను ఆసక్తికరంగా చూపించనున్నాం" అని చెప్పారు.

ఆ నేపథ్యంలో ఎవరూ చేయని సినిమా



'కరోనా సమయంలో ఆత్మహత్యలు చేసుకొనే వారి సంఖ్య పెరిగింది. అలాంటి ప్రయత్నం చేసినప్పుడు ఎవరైనా అడ్డుకుని వారిని ఆ ఆలోచనకు దూరం చేస్తే బాగుంటుంది.. అనే పాయింట్‌తో దర్శకుడు శివశేషు రాసుకున్న కథ విన్నప్పుడు నాకు కొత్తగా అనిపించింది. ఇలాంటి నేపథ్యంలో ఎవరూ సినిమా చేయలేదనిపించి, నా సమర్పణలో 'కలి' చిత్రాన్ని నిర్మించాం' అన్నారు సీనియర్ జర్నలిస్టు రాఘవేంద్రరెడ్డి. ప్రిన్స్, నరేశ్ అగస్త్య హీరోలుగా నటించిన 'కలి' చిత్రం ఈ నెల నాలుగున విడుదల కానుంది. లీలా గౌతమ్ నిర్మాత. ఈ నేపథ్యంలో రాఘవేంద్రరెడ్డి చిత్ర విశేషాలను మీడియాకు వెల్లడిస్తూ 'శివరామ్ అనే మంచి వ్యక్తి తన జీవితంలో ఎదురైన కొన్ని ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో ఒక అపరిచిత వ్యక్తి అతని ఇంటికి వస్తాడు. అతని రాకతో శివరామ్ జీవితం ఎలా మారింది అనేది 'కలి' కథ. ఎలాంటి సందేశాలు, ఉపోద్ఘాతాలు లేకుండా సినిమా తీశాం. నిర్మాణపరంగా ఎక్కడా రాజీపడలేదు.. ఇందులో బల్లి పాత్రకు ప్రియదర్శి, గోడ గడియారంకు అయ్యప్ప పి.శర్మ డబ్బింగ్ చెప్పారు' అని చెప్పారు రాఘవేంద్రరెడ్డి. దర్శకుడు శివ శేషు ప్రతిభావంతుడనీ, పురాణాల మీద మంచి పట్టు ఉందని తెలిపారు. సినిమా మేకింగ్ మీద ప్యాషన్‌తో లీలా గౌతమ్ వర్మ నిర్మాణరంగంలోకి వచ్చారనీ, నిర్మాతగా అతనికి మంచి భవిష్యత్ ఉంటుందని రాఘవేంద్రరెడ్డి చెప్పారు.

ఇన్ ప్రోగ్రెస్

విలన్ ఎవరనేది సస్పెన్స్



'మిస్టర్ సెలెబ్రిటీ' చిత్రంతో పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు సుదర్శన్ హీరోగా పరిచయమవుతున్నారు. రవికిశోర్ దర్శకత్వంలో చిన్న రెడ్డయ్య ఎన్. పాండురంగారావు ఈ సినిమాను నిర్మించారు. ఈ నెల నాలుగున విడుదలవుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను రానా విడుదల చేసి, సుదర్శన్‌కు అభినందనలు తెలిపారు. సస్పెన్స్ జానర్‌లో రూపుదిద్దుకున్న ఈ సినిమాలో విలన్ ఎవరన్నది తెలియకుండా ట్రైలర్‌ను కట్ చేసిన విధానం దర్శకుని ప్రతిభను విదితం చేసింది. వరలక్ష్మి శరత్‌కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు నటించారు.

ప్రేక్షకులు మెచ్చే ప్రేమకథ



శ్రీనివాస్ మహత్ దర్శకత్వంలో చంద్రహాస్ హీరోగా నటించిన చిత్రం 'రామ్‌నగర్ బన్నీ'. మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. ఈ నెల 4న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు రామ్‌గోపాల్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'రామ్‌నగర్ బన్నీ' ప్రచార చిత్రాలతో సినిమాపై ఆసక్తి పెరిగింది. చంద్రహాస్ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి' అని ఆకాంక్షించారు. మా టీం అంతా ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు అని దర్శకుడు చెప్పారు. ప్రేక్షకులు 'రామ్‌నగర్ బన్నీ' చిత్రాన్ని ఆదరించాలని ప్రభాకర్ కోరారు. ప్రేక్షకులను ఆకట్టుకునే వినోదంతో పాటు మంచి ప్రేమకథ ఉన్న చిత్రమిది, ప్రేక్షకులను మెప్పిస్తుందని చంద్రహాస్ చెప్పారు.

దీక్ష.. పట్టుదల



కిరణ్‌కుమార్, అలేఖ్యా రెడ్డి జంటగా నటించిన 'దీక్ష' చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ దర్శకత్వంలో పినిశెట్టి అశోక్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'దీక్ష, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో చిత్రాన్ని తీశాం. హీరోగా కిరణ్‌కు ఎంతో పేరు తెచ్చే సినిమా ఇది. రాజ్‌కిరణ్ స్వరపరిచిన పాటలు ఆకట్టుకుంటాయి. మంచి కంటెంట్‌తో రూపొందిన ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. మా నిర్మాత అశోక్‌కుమార్‌గారు వెనుకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు' అని చెప్పారు సినిమాలో ఐటెం సాంగ్ చేసిన అక్సాఖాన్ మాట్లాడుతూ 'ఇందులో అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమాతో పాటు 16 భాషల్లో వస్తున్న 'మహిళా కబడ్డీ' సినిమాలోనూ ఆర్ కె గౌడ్ అవకాశం ఇచ్చారు' అని తెలిపారు.

గాంధీ జయంతి రోజూ ఆగని చికెన్ బిర్యానీ అమ్మకాలు



బిర్యానీ పాయింట్ వద్ద జరుగుతున్న చికెన్ బిర్యానీ అమ్మకాలు

అద్దంకి, అక్టోబరు 2 : గాంధీ జయంతి రోజున మద్యం అమ్మకాలతో పాటు మాంసం అమ్మకాలు నిలిపివేయాల్సి ఉంది. అధికారులు మాంసం అమ్మకాలు నిలిపివేయించి, మాంసంతో తయారు చేసే చికెన్ బిర్యానీ అమ్మకాలపై ఉపేక్షించడం విమర్శలకు తావిచ్చింది. అద్దంకి పట్టణంలోని భవానీసెంటర్, పోతురాజుగండి వద్ద పలు బిర్యానీ పాయింట్‌లలో యథేశ్చగా చికెన్, మటన్ బిర్యానీ అమ్మకాలు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఏడాదిలో గాంధీ జయంతి ఒక్క రోజు కూడా మాంసంతో తయారు చేసే ఆహార పదార్థాలు అమ్మకాలు నిలిపివేయకుండా అమ్మకాలు చేయడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. మున్సిపల్ సిబ్బంది ఆయా ప్రాంతాలలో తనిఖీలు చేసినప్పటికీ మూసి వేయించకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు.

దూరమైనా వెనకడుగు వేయని మహిళా పోలీస్

గుంటూరు జీజీహెచ్‌కి వెళ్లి పింఛన్ అందజేత

పర్చూరు, అక్టోబరు 2: దూరమైనా వెనుకడుగు వేయకుండా మహిళా పోలీస్ సకాలంలో పింఛన్ అందజేసి విధి నిర్వహణలో అంకితభావాన్ని చాటుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సచివాలయ సిబ్బంది నేతృత్వంలో వివిధ రకాల పింఛన్‌లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేస్తున్నారు. పర్చూరుకు చెందిన రామదాసు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సచివాలయం-1 మహిళా పోలీస్ వి.యోగితా బాల బుధవారం ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు.



లబ్ధిదారుడికి పింఛన్ అందజేస్తున్న మహిళా పోలీస్ యోగితాబాల

అభివృద్ధిలో కీలకం కావాలి : ఎమ్మెల్యే ఏలూరి

మారిటైం బోర్డు చైర్మన్ సత్యకు అభినందనలు

పర్చూరు, అక్టోబరు 2 : రాష్ట్ర అభివృద్ధిలో మారిటైం బోర్డు కీలక భూమిక పోషించాలని ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచించారు. ఈమేరకు తాడేపల్లిలో ఎమ్మెల్యే ఏలూరిని సత్యను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సత్యకు శుభాకాంక్షలు తెలిపారు. పోర్టులు, హార్బర్లు, అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేలా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు దూళిపల్లి వెంకటస్వామి, నెహేమియారావు, నాయుడు హనుమంతురావు, పొద వీరయ్య పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు, అక్టోబరు 2: మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి కొణిదెన రోడ్డులో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు. అతనిపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ శేషగిరిరావు దాడి చేసి 35 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా యద్దనపూడి సెంటర్‌లో వాహనాలను తనిఖీ చేస్తుండగా నర్సారావుపేటకు చెందిన పల్లపు గిరిదర్ మణికంఠ అనే వ్యక్త 14 మద్యం బాటిళ్ల తరలిస్తుండగా ఎస్ఐ డి.రత్నకుమారి అతని అదుపులోకి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సత్యాగ్రహ దీక్ష



సత్యాగ్రహ దీక్ష చేస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయులు

చీరాలటౌన్, అక్టోబరు 2 : మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షను అడుగుల శ్రీనివాసరావు ప్రారంభించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు పొందే సౌకర్యాలను మున్సిపల్ ఉపాధ్యాయులకు వర్తింపజేస్తూ జీవో నెంబర్ 84ని 24 జూన్ 2022న విడుదల చేసిందన్నారు. కానీ నేటికీ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని చెప్పారు. దీనిపై దశలవారీ పోరుబాట పట్టామన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా సహాధ్యక్షుడు భిక్షాలుబాబు, పి.రమేష్, బి.సీతారామరాజు, జేవీవీ జిల్లా కార్యదర్శి కుర్రా రామారావు, పలువురు యూటీఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14వ శతాబ్దం నాటి శాసనం గుర్తింపు

త్రిపురాంతకం, అక్టోబరు 2: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో 14వ శతాబ్దం నాటి శాసనాన్ని చారిత్రక పరిశోధకుడు తురిమెళ్ళ శ్రీనివాసప్రసాద్ గుర్తించారు. ఆలయ ప్రాంగణంలోని గణపతి మండపం ఎదురుగా ఉన్న నంది స్తంభంపై ఈ శాసనం చెక్కి ఉంది. దీని ప్రకారం భిక్షావృత్తి అయ్యంగార్లు స్వామివార్లకు చేయించిన బంగారు ఆభరణాలకు గుర్తుగా స్తంభ శాసనాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఉంది. వీరశైవులు అనేకులు భిక్షావృత్తిలో జీవించేవారని, వీరినే భిక్షావృత్తి అయ్యంగార్లు అంటారని, భూములు మొదలైన ఆస్తులు ఉన్నా భిక్షాటన చేసి ఆలయాల పునరుద్ధరణ, నిర్వహణ చేసేవారని తెలిపారు. 14వ శతాబ్దంలో త్రిపురాంతకేశ్వరాలయం భిక్షావృత్తి అయ్యంగార్ల ఆధీనంలో ఉందని, ఇక్కడ ఉన్న ఆ కాలపు శాసనాలలో ఆ విషయం చెక్కి ఉన్నట్లు తెలిపారు.



లభ్యమైన శాసనం

మద్యం సీసాల పట్టివేత

చీరాలటౌన్, అక్టోబర్ 2 : అక్రమంగా మద్యం తరలిస్తున్న సీమోను అను వ్యక్తిని చీరాల వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి నల్లగాంధీ బొమ్మ సెంటర్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఇతని వద్ద 90 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు.

హైకోర్టుకు జడ్పీ బదిలీల వ్యవహారం

నేడు విచారణ.. ఇప్పటికే విధుల్లో చేరిన ఉద్యోగులు

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 2 : జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలోని బదిలీల వ్యవహారం హైకోర్టుకు చేరింది. తన అనుమతితో ఎంపీడీఓలు, ఉద్యోగుల బదిలీలు చేపట్టాల్సి ఉన్నా అందుకు భిన్నంగా చేశారని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల జడ్పీ పరిధిలో 32 మంది ఎంపీడీవోలు, 512 మంది ఉద్యోగులను బదిలీ చేశారని, అందులో తన నోట్‌ఫైల్ అప్రూవల్ లేకుండానే ఏకపక్షంగా నిర్వహించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌తో పాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా, జడ్పీ పూర్వ సీఈవో మాధురి, డిప్యూటీ సీఈవో హనుమంతరావులను ప్రతివాదులుగా చేర్చారు. గురువారం ఈ పిటిషన్‌పై కోర్టులో వాదనలు జరగనున్నాయి. ఇప్పటికే బదిలీ అయిన ఉద్యోగులు విధుల్లో చేరగా హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో వేచిచూడాల్సి ఉంది.

7 పనులు పూర్తి.. మరో 15 పురోగతి

మద్దిరాలపాడు గ్రామ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో కేవలం పది రోజుల్లోనే ఎక్కువ శాతం అమలులోకి వచ్చాయి. అందుకు సంబంధించి ఆయా అంశాల వారీగా తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా జిల్లా అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. జిల్లా యంత్రాంగం పరిధిలో తీసుకొనే చర్యలను కలెక్టర్ తమీమ్ అన్సారియా త్వరితగతిన పూర్తిచేశారు. మొత్తం 22 హామీలను సీఎం ఇవ్వగా అందులో ఏడు ఇప్పటికే పరిష్కారమయ్యాయి. మరో 15 పురోగతిలో ఉన్నాయి. ఆ మేరకు సీఎం కార్యాలయ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ఆయా పనుల వారీ వివరాలను బుధవారం మీడియాకు విడుదల చేశారు.



లబ్ధిదారునికి ఇంటి పెండింగ్ బిల్లును అందజేస్తున్న సీఎం చంద్రబాబు(ఫైల్)

మద్దిరాలపాడులో అమలులోకి వచ్చిన సీఎం హామీలు
పీఎం ఆదర్శ యోజన పరిధిలోకి గ్రామం
రూ.8.97 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, ఇతర నిర్మాణాలకు సిద్ధమైన అంచనాలు
పలు వ్యక్తిగత, సామాజిక సమస్యలు పరిష్కారం
పది రోజుల్లోనే అన్ని అంశాలపై స్పష్టత

ఒంగోలు, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): మద్దిరాలపాడు గ్రామ ప్రజలకు సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు ఆగమేఘాలపై నెరవేరుతున్నాయి. ఇప్పటికే ఏడు పనులు పూర్తికాగా, మరో 15 పురోగతిలో ఉన్నాయి. అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి వ్యక్తిగత పనులన్నీ పూర్తిచేసింది. కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని వారంరోజుల పాటు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని గత నెల 20 నుంచి 26 వరకు ప్రభుత్వం నిర్వహించింది. ఆ కార్యక్రమాన్ని జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో తొలి రోజైన 20న సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కొద్ది గంటల వ్యవధిలోనే కార్యక్రమంపై సీఎంఓ నుంచి సమాచారం వచ్చిన వెంటనే కలెక్టర్ తమీమ్ అన్సారియా చొరవ చూపి ఏర్పాట్లు చేయగా జిల్లా మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ యంత్రాంగానికి పూర్తి అండగా నిలిచారు. అంతకు మించి గ్రామస్థులు మరింత ఉత్సాహంగా ఏర్పాట్లలో భాగస్వాములు కావడంతో పాటు సీఎం హాజరైన గ్రామసభకు ఊరు ఊరంతా తరలివచ్చారు.

సభలోనే బిల్లు సమస్య పరిష్కారం

తొలుత గ్రామంలో వివిధ వర్గాలకు చెందిన పేదల కుటుంబాలను కలిసి వారి బాగోగులు విచారించడంతోపాటు వారి వ్యక్తిగత సమస్యలపై అక్కడికక్కడే పరిష్కారానికి హామీలు ఇచ్చారు. సభలోనే ఓ లబ్ధిదారుడి ఇంటి పెండింగ్ బిల్లులకు సంబంధించి చెక్కును ఇచ్చారు. అలాగే గ్రామసభలో అటు గ్రామస్థులు అలాగే ఎమ్మెల్యే విజయకుమార్ సభలో ప్రస్తావించిన పలు అంశాలపై సీఎం స్పందించి చర్యలకు అధికారులను ఆదేశించారు. తదనుగుణ చర్యలను కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం వారి పరిధిలో ఉన్న వాటిని పరిష్కారం చేసి ప్రభుత్వ స్థాయిలో ఉన్న వాటిని సీఎంవోకు నివేదించారు. అటు సీఎం కార్యాలయం, ఇటు జిల్లా యంత్రాంగం నిరంతరం సమన్వయంతో పదిరోజుల్లో మొత్తం 22 హామీలలో ఏడు పూర్తిగా పరిష్కారం కాగా మిగిలిన 15 పురోగతిలో ఉన్నాయి.

చెక్‌డ్యాంకు అంచనాలు

అందులో ఎమ్మెల్యే విజయకుమార్ కోరిన గుండ్లకమ్మలో చెక్‌డ్యామ్ నిర్మాణంపై జలవనరుల శాఖ అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారు. ఇక గ్రామంలో రోడ్లు, మురుగు కాలువలు, ఎస్సీ కాలనీ రోడ్లు, తాగునీటి పైపులైన్, ఖబర్‌స్థాన్ నిర్మాణం తదితరాలకు సంబంధించి మొత్తం రూ.8.97 కోట్లతో ఆయా శాఖల అధికారులు అంచనాలను రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించారు. అందులో ప్రధానంగా పాత ఎస్సీకాలనీలో రూ.1.56 కోట్లు, కొత్త ఎస్సీకాలనీలో రూ.1.23 కోట్లతో రోడ్ల నిర్మాణం, ప్రధాన గ్రామంలో రూ.94లక్షలు, బీసీకాలనీలో రూ.కోటి 31లక్షలు, ఎస్సీ కాలనీలో రూ.11 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణాలకు పంచాయతీరాజ్ అధికారులు అంచనాలు రూపొందించారు. గ్రామంలో రూ.2.20 కోట్లతో సైడ్ డ్రైన్లు, రూ.19 లక్షలతో జలజీవన్ మిషన్ కింద తాగునీటి పనులకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా అంచనాలు వేయగా షాదీఖానాకు రూ.6లక్షలు, ఖబరస్థాన్ అభివృద్ధికి రూ.17 లక్షలతో మైనార్టీ శాఖ ద్వారా ప్రతిపాదించారు. గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు లేని వారికి గృహాలు మంజూరుతోపాటు విద్యుత్, విద్య, ఎక్సైజ్, ఇతర శాఖలకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నట్లు ప్రకటించారు.

పీఎం ఆదర్శ యోజనలో చేర్పు

జిల్లా యంత్రాంగం బుధవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం పనిపూర్తయిన పనులలో పీఎం ఆదర్శ యోజనలో మద్దిరాలపాడును చేర్చారు. కేంద్రప్రభుత్వ పరిధిలోని ఈ పథకాన్ని ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాల సమగ్రాభివృద్ధికి వినియోగిస్తారు. అక్కడి పనులు, సామాజిక అంశాలపై కలెక్టర్ స్వీయ పర్యవేక్షణ ఉంటుంది. అలాగే గ్రామానికి చెందిన పఠాన్ బీబీసారాకు 2016-17లో ఆగిన గృహ నిర్మాణ బిల్లు రూ.65,150 చెల్లించారు. ఆమె కుమార్తె రజియాబేగంను ఒంగోలులోని హర్షిణీ కాలేజీలో, కరీముల్లాను మార్టూరులోని వివేకానంద రెసిడెన్షియల్ స్కూలులో చేర్చారు. ఇంటి స్థలం కోరిన ఎ.శ్రీను కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుడైన గింజుపల్లి సురేష్‌కు ఎలక్ట్రికల్ వీల్‌చైర్‌ను ఇచ్చారు. అలాగే గ్రామానికి కీలకమైన శ్మశాన స్థలం కోసం ఎకరా 89 సెంట్ల స్థలాన్ని రెవెన్యూ యంత్రాంగం పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. ఇక మరో 15 పనులు పురోగతిలో ఉన్నాయి.

పోలీసుల దాష్టీకం

విచారణ పేరుతో హింసించారు
మనస్తాపంతో బాధితుడు ఆత్మహత్యాయత్నం
హడావుడిగా కొత్తపట్నంలో కేసు నమోదు
విచారించి పంపించాం: ఒంగోలు టూటౌన్ సీఐ

ఒంగోలు(క్రైం), అక్టోబరు 2 : విచారణ పేరుతో వ్యక్తిని పోలీసులు పట్టుకొచ్చారు. రెండేళ్ల నాటి వ్యవహారం, అదీ సివిల్ వివాదంలో తమ మార్కు చేతివాటం ప్రదర్శించారు. మనస్తాపానికి గురైన బాధితుడు ఆత్మహత్యాయత్నం చేయడంతో హడావుడిగా కొత్తపట్నం పోలీసుస్టేషన్‌లో రాత్రికిరాత్రి కేసు నమోదు చేశారు. కొత్తపట్నం మండలంలోని ఓ హేచరీస్‌లో జరిగిన నగదు లావాదేవీలలో వచ్చిన తేడాలే ఇందుకు మూలం. వారంరోజులుగా పోలీసుస్టేషన్ చుట్టూ తిప్పి హింసించి బలవంతంగా రూ.2.5 కోట్లు నగదు మాయం చేసినట్లు బాధితుడితో ఒప్పందపత్రం రాయించుకున్నారని అతడి భార్య అంజలీదేవి ఆరోపిస్తున్నారు. ఈ మేరకు రిమ్స్‌లో పోలీసులపై ఫిర్యాదు కూడా ఇచ్చారు.

అసలు జరిగిందేమిటంటే..

కొత్తపట్నం మండలం వజ్జిరెడ్డిపాలెంలో ఉన్న ఓ హేచరీస్‌లో 2020 నుంచి 2022 వరకు ఒంగోలు సమతానగర్‌కు చెందిన పరుచూరి రాజశేఖర్ మేనేజర్‌గా పనిచేశారు. అప్పట్లో సదరు కంపెనీలో రూ.2.74 కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు యజమాని ఎస్.వి.సుధాకర్ ఆరోపణ. అందుకు సంబంధించి గత నెల 22న కొత్తపట్నం పోలీసులు అప్పట్లో మేనేజర్‌గా పనిచేసిన రాజశేఖర్‌ను విచారణ నిమిత్తం పిలిచారు. తనకు ఎలాంటి సంబంధం లేదని సమాధానం చెప్పి వచ్చారు. మరలా 27న ఒంగోలు టూటౌన్ పోలీసుస్టేషన్‌కు పిలిచారు. ఇలా రోజు స్టేషన్‌కు పిలిచి విచారణ ప్రారంభించారు. అయితే 30తేదీ మధ్యాహ్నం 12 గంటలకు స్టేషన్‌కు పిలిచి అక్కడ కూర్చోబెట్టారు. ఆ రోజు రాజశేఖర్ ఒక్కరే వెళ్లారు. సాయంత్రం ఆరు గంటల నుంచి రాజశేఖర్ ఫోన్ అందుబాటులోకి రాలేదు. దీంతో కంగారుపడిన భార్య అంజలీదేవి తన బంధువులకు సమాచారం ఇవ్వగా 8 గంటల సమయంలో స్టేషన్‌కు వెళ్లి రాజశేఖర్ కోసం వారు వాకబు చేశారు. తొలుత ఇక్కడ లేడు అని చెప్పిన పోలీసులు కొద్దిసేపటి తరువాత లోపలి నుంచి తెచ్చి అప్పగించారు. అయితే పోలీసులు తన భర్త రాజశేఖర్‌ను చితకబాది రూ.2.5కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు అంగీకారపత్రం రాయించుకున్నట్లు అంజలి ఆరోపించారు. ఈనెల 1న మరలా స్టేషన్‌కు రావాలని పోలీసులు తెలిపినట్లు చెప్పారు. దీంతో మనస్తాపం చెందిన రాజశేఖర్ మంగళవారం ఎలుకల మందు తిని, తన స్నేహితులతో బయటకు వెళ్లి త్రోవగుంట వద్ద వాంతులు చేసుకుని స్పృహ కోల్పోయాడు. ఈ మేరకు స్నేహితులు అంబులెన్స్‌లో రాజశేఖర్‌ను రిమ్స్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇది అంత పోలీసుల కారణంగానే జరిగిందని అంజలీదేవి రిమ్స్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రాజశేఖర్

హడావుడిగా కేసు నమోదు

కొత్తపట్నం పోలీసు స్టేషన్‌లో మంగళవారం అర్ధరాత్రి హడావుడిగా రాజశేఖర్‌పై కేసు నమోదు చేశారు. హేచరీస్ యజమాని సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. 2020-22 మధ్యలో హేచరీస్‌లో రాజశేఖర్ మేనేజర్‌గా పనిచేశాడని, ఆ సమయంలో రూ.2.74 కోట్లను తన బంధువుల అకౌంట్లకు బదిలీ చేశాడని, రూ.59,29,750 తన సొంత అకౌంట్‌కు బదిలీ చేసుకున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ నగదు విషయం పెద్ద మనుషుల ద్వారా అడిగిస్తే రాజశేఖర్ బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విచారణ కోసం పిలిచాం...

రాజశేఖర్‌పై వచ్చిన ఫిర్యాదును విచారించడం కోసం పిలిచామని ఒంగోలు టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు పేర్కొన్నారు. వింటోస్ హేచరీస్‌కు సంబంధించిన నగదు గోల్‌మాల్ విషయంలో రాజశేఖర్‌ను విచారించామని, ఎలాంటి వేధింపులకు పాల్పడ లేదన్నారు. అతను నగదు కాజేసినట్లు ప్రాథమికమైన సాక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు కొత్తపట్నం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశామని తెలిపారు.

నేటి నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష

- 11,566 మంది అభ్యర్థులు
- నాలుగు పరీక్షా కేంద్రాలు, నలుగురు డీవోల నియామకం



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఒంగోలు(విద్య), అక్టోబరు 2 : జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) గురువారం నుంచి ఈనెల 21 వరకు జరగనుంది. దసరా పండుగ 11,12 తేదీలు మినహా మిగిలిన 17 రోజుల్లో పరీక్షను నిర్వహిస్తారు. పరీక్షను ప్రతి రోజు రెండు సెషన్లలో నిర్వహిస్తారు, ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుంది. ఒంగోలులోని బ్రిలియంట్‌కంప్యూటర్ ఎడ్యుకేషన్, మంగమూరు డొంకజంక్షన్ సమీపంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్‌ఇండియా, మార్కాపురంలోని కృష్ణచైతన్య ఇంజనీరింగ్ కాలేజీ,దరిమడుగులోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 11566 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. కంప్యూటర్ ఆధారిత విధానంలో ఈ పరీక్ష జరుగుతుంది. ఒంగోలులోని బ్రిలియంట్ కంప్యూటర్ పరీక్షా కేంద్రానికి 3025 మంది, ఎన్‌సిసిఎస్ఐ పరీక్షా కేంద్రానికి 6374 మంది శామ్యూల్ జార్జి కళాశాలకు 1040, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు 1137 మంది అభ్యర్థులను కేటాయించారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక్కరు చొప్పున నలుగురు డిపార్ట్‌మెంట్ అధికారులుగా ఖమండల విద్యాధికారులను నియమించారు. ఒంగోలు ఎన్‌సీసీఐఎస్ పరీక్షా కేంద్రానికి ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు, బ్రిలియంట్‌కు టంగుటూరు ఎంఈవో టీ బాలాజీ, శామ్యూల్ కళాశాలకు పెద్దారవీడు ఎంఈవో-2 సుబ్రహ్మణ్యం, కిట్స్ సెంటర్‌కు పెద్దారవీడు ఎంఈవో శ్రీనివాసులును నియమించారు. పరీక్ష జిల్లా పరిశీలకులుగా సమగ్ర శిక్ష ఏఎస్‌పీడీ కే శ్రీనివాసులురెడ్డిని నియమించారు. డీఈవో కార్యాలయంలో ప్రత్యేకంగా టెట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష సమయానికి గంట ముందుగానే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన అమలుతో పాటు ప్రత్యేకంగా బస్సులను కూడా ఏర్పాటు చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నారు.

112 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

క్రిమినల్ కేసు నమోదు చేసిన పోలీసులు
రెండు వాహనాలు సీజ్



పట్టుబడిన వాహనాలు, డ్రైవర్లతో విజిలెన్స్ అధికారులు

మార్కాపురం, అక్టోబరు 2 : పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించేందుకు తరలిస్తున్న వాహనాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వాటిలో ఉన్న 112బస్తాల రేషన్‌బియ్యాన్ని మార్కాపురం ఎమ్‌ఎల్‌ఎస్ పాయింట్‌కు తరలించారు. విజిలెన్స్ సీఐ రాఘవరావు కథనం మేరకు.. పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమీపంలోగల జాతీయ రహదారి 544డి వద్ద ఏపీ 39 యుడబ్ల్యు 2818, ఏపీ 39 యుఎన్ 5262 నెంబర్లు గల రెండు వాహనాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, పెద్దారవీడు ఈడీటీ తిరుపతిరెడ్డి కలిసి తనిఖీ చేశారు. వాటిల్లో ఒక వాహనంలో 50 గన్నీ బ్యాగుల్లో, మరో దాంట్లో 62 ప్లాస్టిక్ గోతాల్లో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. రెండు వాహనాలను మార్కాపురం ఎమ్‌ఎల్‌ఎస్ పాయింట్‌కు తరలించారు. డ్రైవర్లు జగన్నాథం శివ, జగన్నాథం మస్తాన్‌లను విచారించగా త్రిపురాంతకం మండలానికి చెందిన మధు, బేస్తవారిపేటకు చెందిన బాదం కృష్ణారెడ్డి బియ్యం సేకరించి వాహనాల్లో పంపినట్లు తెలిపారు. బేస్తవారిపేట నుంచి వచ్చిన వాహనానికి పొదిలి రోడ్డులో, త్రిపురాంతకం నుంచి వచ్చిన వాహనానికి పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామ శివార్లలో బియ్యాన్ని ఆటోల్లో ఎక్కించినట్లు తెలిపారు. ఈ మేరకు పెద్దారవీడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సీఐ రాఘవరావు, ఎస్ఐ నాగేశ్వరరావు, పెద్దారవీడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాలలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా

అద్దంకి, అక్టోబరు 2 : మండలంలోని కలవకూరు, గుర్రంవారిపాలెంలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను బుధవారం ఈఈ నల్లూరి మస్తాన్‌రావు ప్రారంభించారు. మొత్తం 360 పాత విద్యుత్ స్తంభాలను మార్పు చేసి కొత్తవి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలవకూరులో 3, గుర్రంవారిపాలెంలో ఒక 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా కలవకూరులో గాంధీ చిత్రపటానికి నల్లూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఈ శివప్రసాద్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కఠారి నాగేశ్వరరావు, చిట్టిబోయిన శ్రీను, కీర్తి శ్రీను, గుమ్మా వీరాంజి, ఎలీషా పాల్గొన్నారు.

చెట్ల తొలగింపు.. కొమ్మల నరికివేత

» మార్కెట్ యార్డ్, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణల్లో ఇదే పరిస్థితి
» అధికారుల తీరుపై విమర్శలు

అద్దంకి, అక్టోబరు 2 : ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో సైతం ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా దశాబ్దాల నాటి చెట్లను తొలగిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. కొత్తగా మొక్కలు నాటి పెంచడం అటుంచితే బాగా పెరిగిన చెట్లను ఏదో ఒక కారణంతో తొలగిస్తుండడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కూడా ప్రైవేటు వ్యక్తులు మోటార్ సైకిళ్లు నిలుపుతున్నారన్న కారణంతో ఆ శాఖ అధికారులు చెట్లను నరికివేయించడం, మరి కొన్ని చెట్ల కొమ్మలు తొలగించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో షాపులు అద్దెలకు ఇచ్చిన అధికారులు ఆ షాపుల వద్దకు మాత్రం ద్విచక్ర వాహనాలపై రావద్దు, అక్కడ పార్కింగ్ చేయవద్దనే కండిషన్‌తో చెట్లను తొలగించడం విమర్శలకు దారి తీసింది.

అదే దారిలో మార్కెట్ యార్డు అధికారులు కూడా నడుస్తున్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో ఎప్పుడో ఏళ్ల నాటి నుంచి ఉన్న చెట్లను నిర్ధాక్షిణ్యంగా తొలగిస్తున్నారు. ఆయా చెట్ల వద్ద ఇబ్బంది ఉంటే ముందస్తుగా అటవీశాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకొని అవసరమైన మేర మాత్రమే తొలగించాల్సి ఉంది. అలా కాకుండా ఆ శాఖ ఉన్నతాధికారి ఇటీవల వచ్చిన సందర్భంగా ఆదేశించారని చెప్పి పెద్ద మొత్తంలో చెట్లను తొలగిస్తుండడం పట్ల పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గోడౌన్ పైకప్పు రేకుల మీద చెట్ల కొమ్మలు వాలి దెబ్బతింటున్నాయని అధికారులు చెప్తున్నప్పటికీ ఆయా చెట్ల కొమ్మలను మాత్రమే నరికి వేయాలి, అలా కాకుండా పనిలో పనిగా అవకాశం వచ్చిందని పదుల సంఖ్యలో చెట్లను వేర్లతో సహా ఎక్స్‌కవేటర్‌తో పెకిలించారు. వేప, జామాయిల్, ఇతర పలు రకాల చెట్లను తొలగిస్తున్నారు. ఉన్నతాధికారులు అడ్డుకోకపోతే మార్కెట్ యార్డు ఆవరణలో పెద్ద ఎత్తున ఉన్న చెట్లు ఏదో ఒక కారణంతో తొలగించే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గోడౌన్‌లకు ఇబ్బందిగా ఉన్న మేర చెట్ల కొమ్మలను తొలగించాల్సింది పోయి ఏకంగా వేర్లతో సహా పెద్ద పెద్ద చెట్లను తొలగించడం పట్ల పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉండే చెట్లను తొలగించకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


మార్కెట్ యార్డు ఆవరణలో గోడౌన్‌ల వద్ద వేరుతో సహా తొలగించిన వేప చెట్టు


నరికిన తర్వాత ఎండిపోయిన చెట్టు



చెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

ముందస్తు అనుమతులు లేకుండా ప్రభుత్వ కార్యాలయాల వద్ద చెట్లను తొలగించరాదు

ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న చెట్లను తొలగించాల్సి వస్తే కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. సంబంధిత శాఖ అధికారి నుంచి రాతపూర్వకంగా అర్జీ ఇస్తే పరిశీలించిన మీదట అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. అలా కాకుండా తొలగింప చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కూడా ఇదే విధంగా జరిగింది. మార్కెట్ యార్డు ఆవరణలో కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

- రమేష్, అటవీశాఖ బీట్ అధికారి, కూకట్లపల్లి బీట్

గోడౌన్‌లకు నష్టం వాటిల్లుతుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో చెట్లను తొలగిస్తున్నాం

అద్దంకి మార్కెట్‌యార్డు ఆవరణలో ఉన్న గోడౌన్‌ల పైకప్పు రేకులపై చెట్ల కొమ్మలు పడుతుండడంతో నష్టం వాటిల్లుతుంది. ఇటీవల జాయింట్ డైరెక్టర్ పరిశీలన సమయంలో చెట్లను తొలగించమని ఆదేశించడంతో రెండు రోజులుగా తొలగిస్తున్నాం. ఎక్కువ భాగం చెట్ల కొమ్మలు, గోడల సమీపంలో ఉన్న చెట్లను తొలగిస్తున్నాం.

- ఫణిరావు, స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ, అసిస్టెంట్ డైరెక్టర్, ఏఎంసీ, అద్దంకి


రోడ్డుపై గుంతలను పూడుస్తున్న గ్రామస్థులు

రోడ్డు గుంతలు పూడ్చారు

స్వచ్ఛందంగా ముందుకొచ్చిన గ్రామస్థులు

కొమర్నేనివారిపాలెం(పర్చూరు), అక్టోబరు 2 : పర్చూరు మండల పరిధిలోని కొమర్నేనివారిపాలెం గ్రామం పర్చూరు - చెరుకూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు గుంతలమయం కావడంతో గ్రామస్థులు స్పందించారు. రోడ్డు గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో గ్రామస్థులు స్వచ్ఛందంగా సొంత నిధులతో గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. ట్రాక్టర్‌తో మట్టిని తెచ్చి గుంతలను పూడ్చారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దివ్యాంగ క్రీడాకారునికి రూ.10వేల సాయం


సాయం అందిస్తున్న డాక్టర్ మహేంద్రనాథ్

వేటపాలెం(చీరాల), అక్టోబరు 2 : ఇండియా డెఫ్ క్రికెట్ అసోసియేషన్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి వేటపాలెంకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు లారెన్స్ ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ బుధవారం లారెన్స్‌కు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. డెఫ్ క్రికెటర్‌గా రాష్ట్రానికి, చీరాల నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా ఆడాలని మహేంద్రనాథ్ ఆకాంక్షించారు. తనకు అందిస్తున్న ప్రోత్సాహానికి లారెన్స్ కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమిషనర్ చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు

చీరాల, అక్టోబరు 2 : మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం పలువురు కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది చక్రవర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విధి నిర్వహణలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు అన్నదానం


అన్నదానం చేస్తున్న అయ్యప్ప భక్తులు

అద్దంకి, అక్టోబరు 2 : అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అద్దంకి శాఖ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో అయ్యప్ప భక్తులు అద్దంకి పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు గురుస్వామి, తిరుపతిరెడ్డి గురుస్వామి, అద్దంకి శాఖ ప్రధాన కార్యదర్శి ఆకుల పెద్ద వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న లారీ

మార్టూరు, అక్టోబరు 2 : ఆగి ఉన్న ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ఘటన బుధవారం జాతీయ రహదారిపై ఇసుకదర్శి ఫ్లైఓవరుపై జరిగింది. ఆగి ఉన్న లగేజీ ఆటోను వెనుక వైపు నుంచి వస్తున్న తమిళనాడుకు చెందిన లారీ ఢీకొట్టింది. బుధవారం జరిగిన ఈ ఘటనలో ఆటోలో ఉన్న పూల మొక్కలు రోడ్డుపై పడిపోయాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. హైవే మొబైల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు


పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల ఆర్చి

అద్దంకి, అక్టోబరు 2: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అద్దంకి పట్టణంలోని పలు దేవాలయాలతో పాటు శింగరకొండలో ఏర్పాట్లు జరిగాయి. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం 53వ శరన్నవరాత్రుల నిర్వహణలో భాగంగా దేవాలయానికి, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుంచి దేవాలయం వరకు విద్యుత్ దీపాల అలంకరణ చేశారు. పలు చోట్ల విద్యుత్ దీపాలతో ఆర్చిలు, దేవళ్ల చిత్రాలను ఏర్పాటు చేశారు. గురువారం నుంచి ప్రతి రోజు ప్రత్యేక అలంకరణతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దత్తపాదుకాక్షేత్రం, వేయిస్తంభాల గుడిలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు. శింగరకొండలోని గాయత్రీ పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఈవో, అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు.

మండలంలో జల్లులు

మార్టూరు, అక్టోబరు 2 : ఒక్క సారిగా బుధవారం సాయంత్రం మండలంలో గాలులతో కూడిన వర్షపు జల్లులు పడడంతో వాతావరణం చల్లబడింది. కొద్దిరోజులుగా వేసవిని తలపించేలా ఎండలు కాస్తుండడంతో ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారు. ఈక్రమంలో పడిన జల్లులతో ప్రజలు సేదదీరారు.

ముమ్మరంగా కాలువల్లో పూడికతీత

అద్దంకి, అక్టోబరు 2 : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో మురుగు కాలువలో పూడికతీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల వరకు ప్రధాన సైడ్ డ్రైన్‌లలో పూడిక పనులు చేయగా, బుధవారం నామ్ రోడ్డు వెంబడి పాత బస్టాండ్ సెంటర్, వాసవీనగర్ తదితర ప్రాంతాలలోని సైడ్ డ్రైన్‌లో పూడిక తీత పనులు చేస్తున్నారు. చాలాకాలం తరువాత కాలువలను శుభ్రం చేస్తుండడంతో పేరుకుపోయిన మట్టి గుట్టగుట్టలుగా వచ్చింది.



కాలువల్లో తీస్తున్న చెత్త

శింగరకొండలో కదళీ ఫలార్చన



అద్దంకి, అక్టోబరు 2 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం దశ సహస్ర కదళీ ఫలార్చన పూజ వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు 11 ఆవృత్తములుగా 10వేల అరటి పండ్లతో పూజ నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయదాతలుగా కొరిశపాడు మండలం కుర్రావానిపాలెంకు చెందిన నాదెండ్ల కోటేశ్వరరావు, పద్మజ దంపతులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

పర్చూరు, అక్టోబరు 2 : పర్చూరు గ్రామంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం నుంచి 12వ తేదీ వరకు దశరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు శ్రీరాం వెంకటసుబ్బారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గ్రామ దేవత శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయంలో కూడా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి సరిమెళ్ల కోటిరెడ్డి తెలిపారు.

నగర వనానికి సీడ్ బాల్స్ అందజేత



ఫారెస్ట్ అధికారికి సీడ్‌బాల్స్‌ను అందజేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధి

చీరాల, అక్టోబరు 2 : వాడరేవు రోడ్డులో కీర్తివారిపాలెం సమీపంలో ఉన్న నగర వనంకు గాంధీ జయంతి సందర్భంగా వాసవీ క్లబ్ చీరాల, వాసవీ వనిత క్లబ్ చీరాల ప్రతినిధులు ఫారెస్ట్ ఆఫీసర్ బ్రహ్మయ్యకు 20వేల సీడు బాల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వల్లంపట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాల్లో భాగంగా సీడ్స్ బాల్స్ అందజేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వీబీవీ సత్యనారాయణ, వీకేఎస్‌పీ ఇన్‌చార్జి చేబ్రోలు వెంకటసురేష్, సాతులూరి బాలాజీ, రామకృష్ణ, మల్లికార్జునరావు, తడవర్తి రఘునాథ్, కాలంగి నాగరాజు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఇంకొల్లు, అక్టోబరు 2 : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ బండారు అనూష అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు. అధికారులు తమ రికార్డులతో రావాలని, మండలంలోని ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

6న నాగేశ్వరరావు సంస్మరణ సభ

పర్చూరు, అక్టోబరు 2 : ప్రజా కళామండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నం నాగేశ్వరరావు సంస్మరణ సభ ఈనెల 6న సత్తెనపల్లిలో నిర్వహిస్తున్నట్లు పౌరహక్కుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి శిఖరం చిన్న తెలిపారు. బుధవారం దీనికి సంబంధించిన కరపత్రాన్ని ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే కొండయ్యను అప్రతిష్టపాలు చేసేందుకు వైసీపీ కుట్ర

కావూరివారిపాలెం టీడీపీ నాయకులు ధ్వజం


కావూరిపాలెం ఘటనపై వాస్తవాలు వెల్లడిస్తున్న టీడీపీ నాయకులు

చీరాల, అక్టోబరు 2 : ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యను అప్రతిష్టపాలు చేసేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని, అందుకు కోట బుజ్జిరెడ్డి సహకరిస్తున్నారని చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాల టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం వారు గ్రామ సచివాలయం వద్ద వాస్తవాలను వెల్లడించారు. బుజ్జిరెడ్డి ఎన్నికల ముందు వరకు వైసీపీలో ఉన్నారని, ఎన్నికలకు కొద్ది రోజుల ముందే టీడీపీకి మద్దతు తెలిపారన్నారు. అతను వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు రాకపోతే ఎమ్మెల్యే కొండయ్య ఎలా బాధ్యుడవుతారని ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారం ఓ మోసమన్నారు. వైసీపీ హయాంలో మొక్కల పంపిణీ, కాలువలో పూడిక తీతలు తదితరాలపై ఆ ఫీల్డ్ అసిస్టెంట్‌పై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. గ్రామంలో జరిగిన సోషల్ ఆడిట్‌లో అవి బహిర్గతమైనట్లు తెలిపారు. అలాంటి వ్యక్తిని టీడీపీ హయాంలో ఎలా కొనసాగిస్తారన్నారు. ఇదిలావుంటే గతంలో ఏ ఎమ్మెల్యే కూడా మాకు పాతకావూరివారిపాలెం, బొగ్గులవారిపాలెం మధ్య, శ్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పించలేదని, అది మా గ్రామాలకు దీర్ఘకాలిక సమస్య అని చెప్పారు. ఎమ్మెల్యే కొండయ్య ఎలాంటి హామీ ఇవ్వకుండానే ఆ రెండు గ్రామాల మధ్య శ్మశాన వాటికకు రోడ్డు వేయించారన్నారు. దీంతో 30 సంవత్సరాలుగా ఉన్న సమస్య పరిష్కారం అయిందన్నారు. గ్రామంలో టీడీపీలో రెండు వర్గాలు ఉన్నాయనేది అవాస్తవమని, నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులందరమూ ఒకటిగానే ఉన్నామని స్పష్టం చేశారు. బుజ్జిరెడ్డి ఒక్కరే ఒకటిగా ఉంటున్నారన్నారు. అతనికి ఇప్పటికీ వైసీపీతో అంతర్గతంగా సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే కొండయ్యపై నిందలు వేయడం, అంతా పథకం ప్రకారం జరిగిందన్నారు. ఇంకోసారి ఎవరైనా ఎమ్మెల్యే కొండయ్యపై అవాస్తవ నిందలు వేస్తే తగిన విధంగా స్పందిస్తామని నాయకులు తేల్చిచెప్పారు. కార్యక్రమంలో కావూరిపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు మంచాల లక్ష్మీతారకరాముడు, మంచాల చినరామిరెడ్డి, పాలిబోయిన శ్రీనివాస రెడ్డి, ఆసోది వేణుగోపాలరెడ్డి, మం చాల వెంకటేశ్వరరెడ్డి, దుడ్డు అంకమ్మరావు, ఆసోది రామిరెడ్డి, బోగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బోగిరెడ్డి యదలారెడ్డి, నక్కల రవి, కావూరి శ్రీనివాసరెడ్డి, నక్కల బాబు, కుంచాల పోలిరెడ్డి పాల్గొన్నారు.

జాబ్ కార్డ్ ఉన్న ప్రతిఒక్కరికీ పని


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో స్వరూపరాణి

చినగంజాం, అక్టోబరు 2 : ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఎంపీడీవో కే.స్వరూపరాణి అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చినగంజాం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు అధ్యక్షతన బుధవారం జరిగిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి చేపట్టవలసిన పనులను గుర్తించేందుకు నిర్వహించిన మొదటి గ్రామసభలో ఆమె మాట్లాడారు. పనులను గుర్తించి గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో కోరారు. సంతరావూరు, గొనసపూడి, కడవకుదురు, మోటుపల్లి, పల్లెపాలెం, మున్నంవారిపాలెం, పెదగంజాం, నీలాయపాలెం, రాజుబంగారుపాలెం గ్రామాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసిన పనులపై మొదటి గ్రామసభలను నిర్వహించినట్లు ఏపీవో జె.లక్ష్మీదేవి తెలిపారు. నవంబరులో రెండవ గ్రామసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చినగంజాం గ్రామ ఉపసర్పంచ్ చెరుకూరి రాఘవయ్య, కార్యదర్శి ఎ.మస్తాన్‌రావు, ఆయా గ్రామాల గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

మహాత్ముడికి మహా నివాళి

» గాంధీ మార్గం ఆచరణీయం
» డాక్టర్ మహేంద్రనాథ్


గాంధీ బొమ్మకు నివాళులర్పిస్తున్న వెంకటేష్


తెల్లగాంధీ బొమ్మకు నివాళులర్పిస్తున్న మహేంద్రనాథ్

చీరాల, అక్టోబరు 2 : పూజ్య మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని, ఆ మార్గంలోనే అందరం నడిచి ప్రశాంత పాలన అందిస్తామని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన నాయకులు, కార్యకర్తలతో కలసి తెల్లగాంధీ, నల్లగాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ నల్లగాంధీ, తెల్లగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీకి చీరాలకు ఉన్న సంబంధాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసీపీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమానికి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వేటపాలెం(చీరాల): వేటపాలెం సారస్వత నికేతన్, దేశాయిపేట అనాథ వృద్ధ శరణాలయంలో నాయకురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమా ల్లో జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి పాల్గొన్నారు.

చీరాలటౌన్ : స్వచ్ఛత హి సేవ 2024లో భాగంగా స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాలు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లాప్ మిత్రాలను శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం, ఈ వోఆర్డీ ఏ. రామకృష్ణ, ఏపీవో జి.దాసు, సీనియర్ సహాయకులు సీహెచ్.సురేష్‌బాబు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ గవిని జగన్, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడులను ఘనంగా నిర్వహించారు. పాత గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముగ్గురు పారిశుధ్య కార్మికులకు నూత న వస్త్రాలను బహూకరించారు. రోటరీ అధ్యక్షుడు చప్పి డి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. తిమ్మాయపాలెం పాఠశాలలో హెచ్‌ఎం గంగాధర్ అధ్యక్షతన గాంధీజి జయంతి వేడుకలు నిర్వహించారు.

పంగులూరు : మహాత్మా గాంధీ అనుసరించిన శాంతి, సహనం, అహింస విధానాలు అందరికీ ఆదర్శణీయమని విశ్రాంత ఫ్రొఫెసర్, రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బత్తుల వీరనారాయణ అన్నారు. పంగులూరులోని రోటరీ భవనం వద్ద బుధవారం మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాసరెడ్డి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ రమే ష్, సుబ్బారావు, వేణుగోపాలరావు పాల్గొని నివాళి అర్పించారు.

ఇంకొల్లు : ఇంకొల్లు ఆదర్శ హైస్కూల్ టెన్త్ విద్యార్థులు గాంధీ వేషధారణతో అలరించారు.

పర్చూరు : గాంధీ జయంతి సందర్భంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం వారు నివాళులర్పించా రు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పోలీసు స్టేషన్ సమీపంలోని గాంధీ విగ్రహానికి గ్రామస్థులు పూలమాలలు వేశారు.

మార్టూరు : మార్టూరులో ఆర్య వైశ్య కమ్యూనిటీ భవనం వద్ద గాంధీజీ, అమరజీవి పొట్టిశ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కాంప్లెక్స్ వద్ద బీజేపీ కార్యకర్తలు పూలమాలలు వేసి మొక్కలను నాటారు. ప్రధాన సెంటర్‌లో గాంధీజీ విగ్రహం వద్ద నేతాజీ విద్యాసంస్థల విద్యార్థినులు నివాళులర్పించారు. నాగరాజుపల్లి సర్పంచ్ నరేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. వెంకయ్య ఆశ్రమంలో గడ్డం మస్తానవలి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించారు.

చినగంజాం : మండలంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చినగంజాం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాయని ఆత్మారావు అధ్యక్షతన గాంధీజీ చిత్రపటానికి అధికారులు, వార్డు మెంబర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని నినదించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో వాసవీ వనితా క్లబ్ వారు గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.


కార్మికులకు దుస్తులను అందజేస్తున్న రోటరీ సభ్యులు


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్యులు